

చీకట్లను తొలగించి వెలుగులు నింపే దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ విడుదల చేసి, పరిశ్రమలకు 1500 కోట్లు విడుదల చేసింది. గూగుల్ డేటా సెంటర్ తోపాటు పరిశ్రమల రాకతో రాష్ట్రం మరిన్ని వెలుగులతో ప్రకాశించాలి.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

సోమవారం 20.10.2025

INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 | సంచిక - 184 | www.journalistfile.com | పేజీలు 8 | వెల : రూ.5.00

ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నాం

గూగుల్ రాకపై మూర్ఖుల విమర్శలను పట్టించుకోం

జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 15 వేలు ఆదా

రాష్ట్రాన్ని పీడించిన రాక్షసుణ్ణి ప్రజలు ఓటుతో తరిమేశారు

వైకుంఠపాళి వద్దు..సుస్థిర పాలనతోనే అభివృద్ధి

విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో సీఎం చంద్రబాబు చంద్రబాబు

బీసెంట్ రోడ్‌లో చిరు, వీధి వ్యాపారులతో మాట్లాడిన సీఎం...

జీఎస్టీ సంస్కరణలతో ధరల తగ్గింపు గురించి అడిగి తెలుసుకున్న చంద్రబాబు

విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్): విశాఖపట్నానికి గూగుల్ ఏఐ డాటా సెంటర్ రావడాన్ని జీర్ణించుకోలేని కొందరు మూర్ఖులు రాజకీయ కక్షతో అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, అటువంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏర్పాటు వల్ల 12 దేశాలకు సేవలు అందుతాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల, విదేశాల్లో పెడుతున్న అతి పెద్ద పెట్టుబడి కూడా ఇదే కావడం గర్వకారణమన్నారు. హైదరాబాద్ అభివృద్ధి వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం అక్కడి నుంచే వస్తోందని, ఇప్పుడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీని ఏఐకి చిరునామాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఏఐ వల్ల రాబోయే పదేళ్లలో ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని... ప్రపంచంలోనే తెలివైన వారికి చిరునామాగా ఏపీ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన దీపావళి వేడుకల్లో సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనాథ పిల్లలతో కలిసి క్రాకర్ షోను వీక్షించారు. అనంతరం సభను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

రాక్షసుణ్ని ప్రజలు ఓటుతో తరిమేశారు : ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పట్టి పీడించిన రాక్షసుణ్ని ప్రజలు ఓటు ఆయుధంతో తరిమేశారని, ఎన్డీఏ కూటమిని 94 శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందించింది. రాష్ట్రంలో మళ్లీ వైకుంఠపాళి వద్దు. డబుల్ ఇంజన్ సర్కారుతో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతోంది. 2019-24 మధ్య ప్రజలెవరూ సంతోషంగా పండుగలే జరుపుకోలేదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలంతా సుఖంగా ఉన్నారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవాలు దసరాతో ప్రారంభించి దీపావళి వరకూ నిర్వహిస్తున్నాం. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది. జీఎస్టీ వల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేలు ఆదా అవుతోంది. దీపావళి పండుగ ఒక సందేశం ఇస్తుంది. నరకాసురుడు సమాజాన్ని అతలాకుతలం చేస్తే శ్రీ కృష్ణుడు ఆ రాక్షసుణ్ణి వధించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాడు. అదే దీపావళిగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నాం: '15 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం.

మిగతా 2లో...

ఏఐకి చిరునామాగా ఏపీ

- పెట్టుబడులే కాదు పాలసీ మేకింగ్‌పైనా చర్చ
- నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి వేదికగా విశాఖ సీఐఐ సదస్సు
- విశాఖలో నవంబరు 14,15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్): ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

మిగతా 2లో...

శ్రీ కూర్మ క్షేత్రానికి మహర్దశ...

శ్రీకూర్మం(జర్నలిస్ట్ ఫైల్): శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆదివారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి.. పురాణ ప్రాశస్త్యం గురించి తెలుసుకున్నారు. పుష్కరిణి పరిసర ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేయొచ్చో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. దేశంలోనే 7వ శతాబ్దానికి చెందిన ఏకైక పురాతన కూర్మనాథ ఆలయాన్ని మరింత అభివృద్ధి చెయ్యాల్సిన అవశ్యకత ఎంతో ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. మొదటి విడతగా శ్వేత పుష్కరిణి, పిండ ప్రదాన ప్రాంతంలో భవనం, పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. దీని కోసం ఇండిగో సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ. 10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

మంత్రి లోకేష్ చేపట్టిన

మెగా డీఎస్సీ ఓ సువర్ణాధ్యాయం

తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): సమాజాన్ని సంస్కరించే విధంగా మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు, మెగా డిఎస్సీ ద్వారా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ఐటి, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు కు,కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మెగాడిఎస్సీ విజేతల అభినందన సభలో అన్నారు. స్థానిక సుల్తానాబాద్, ఇండస్ట్రియల్ ఏరియాలోని, ఆలపాటినగర్ లోగల, సాయికుమార్ మందిర్, సమావేశపు హాలులో, ఆదివారం మెగా డిఎస్సీ 2025,నియోకవర్గ విజేతల అభినందన సభలో, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఉపాధ్యాయ అవకాశాలను సమర్దవంతంగా అందిపుచ్చుకున్న ఉపాధ్యాయనీ,

మిగతా 2లో...

అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం

సిడ్నీ (ఆస్ట్రేలియా): అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో ఏపీ ఎన్ఆర్ టి ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్ పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక ఆఫీసర్ ను ఇవ్వడం జరిగింది. మా ప్రధాని గారికి కూడా ఇంతగా స్వాగతం ఉండదని అతను అంటున్నాడు. మీ జోష్ వేరు. మీ మాస్ జాతర సూపర్. తెలుగుజాతికి గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగు వాడి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు మన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేస్తే ఢిల్లీనే గడగడలాడించి తిరిగి ముఖ్యమంత్రి అ-య్యారు. ఆయన ఏ ఆశయాలతో తెలుగుదేశాన్ని స్థాపించారో అక్కడి నుంచి జన నాయకుడు, మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబునాయుడు గారు తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు.

మిగతా 2లో...

రూ.1500 కోట్ల పారిశ్రామిక

ప్రోత్సాహకాలు

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్): చీకటిని తరిమేస్తూ వెలుగులు నింపేదే దీపావళి పండుగ. అలాంటి ఈ పండుగ వేళ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు విడుదల చేసి ఆయా సంస్థలకు చేయూత ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో...

మిగతా 2లో...

సాంస్కృతిక, కళారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

విజయనగరం(జర్నలిస్ట్ ఫైల్): భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి మార్గదర్శకమైన కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సాంస్కృతిక, కళారంగానికి పెద్దపీట వేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం విజయనగరం జిల్లా రాజాంలోని వస్త్రపురి కాలనీలో జి.యమ్.ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రంను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కళల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటక సమాజాలను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. కళాకారులకు ఏ సౌకర్యం కల్పించాలన్నా సంబంధిత డేటా బ్యాంకు ఉపయోగపడుతుందన్నారు. కళారంగం పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తిగా కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తానని,

మిగతా 3లో...

జీఎస్టీ సంస్కరణలు

సామాన్యులకు ఒక వరం

ఏలూరు(జర్నలిస్ట్ ఫైల్): జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు.

మిగతా 2లో...

మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్): సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లడం ద్వారా ముస్లిం మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో సి.సి.సి. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ తో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పాల్గొన్నారు.

మిగతా 2లో...

ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తల్లికి వందనం, పింఛన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2 , అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి హామీలన్నీ అమలు చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యోగులకు దీపావళి సందర్భంగా ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ ఇస్తున్నాం. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తున్నాం. 4వ తరగతి ఉద్యోగుల గౌరవం పెంచేలా రీ డిజిగ్నేట్ చేస్తాం. ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్య సహా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తున్నాం. తెలుగుజాతి ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 25 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. మోదీ సారథ్యంలో మనదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. 'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పున్నమి ఘాట్‌లో నిర్వహించిన క్రాకర్ షోను అనాథ పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు వీక్షించారు.

బీసెంట్ రోడ్డులో సీఎం: దీపావళీ వేడుకలకు హాజరయ్యే ముందు బీసెంట్ రోడ్డులో సీఎం చంద్రబాబు పర్యటించారు. పలువురు చిరు, వీధి వ్యాపారులు, జనరల్ స్టోర్, చెప్పుల షాపు నిర్వాహకులతో మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు కారణంగా వస్తువుల ధరల తగ్గుదలను గురించి ఆయా వర్గాల వారిని అడిగి తెలుసుకున్నారు. చింతలపూడి దుర్గారావు అనే వీధి వ్యాపారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. తాను ప్రమిదలు, జ్యూట్ బ్యాగులు విక్రయిస్తానని తెలిపారు. ఆయనకున్న సమస్యలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. మరో వీధి వ్యాపారి యక్కలి బాలకృష్ణతో మాట్లాడారు. చదలవాడ వెంకటకృష్ణారావు అనే చెప్పుల షాపు యజమానితో మాట్లాడారు. వ్యాపారం నడుస్తున్న తీరు, చెప్పులపై జీఎస్టీ ఏ మేరకు తగ్గింది, విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. బట్టల షాపునకు వెళ్లి అందులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోన్న గొడవర్తి లక్ష్మీ అనే మహిళతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం కిరాణా షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడు బొడ్డు శ్రీనివాస్‌తో చంద్రబాబు ముచ్చటించారు. నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ఎంత వరకు ఉందని, ధరల వ్యత్యాసం గతానికి ఇప్పటికీ ఉన్న తేడా ఏ మేరకు ఉన్నాయనే అంశాన్ని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసెంట్ రోడ్‌కు వచ్చిన పలువురు కొనుగోలు దారులనూ సీఎం పలకరించారు. వారితో ఫోటోలు దిగి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

రూ.1500 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రూ. 1500 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలను తొలివిడతగా త్వరలోనే విడుదల చేయబోతున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశు్ని పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా తీర్చిదిద్దడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: చంద్రబాబు

దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు. 'లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని కృష్ణుడు, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా" అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా , అన్ని రంగాలలో ముస్లింలు ముందంజ వేయడానికి, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కార్యోన్ముఖులుగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముస్లిం కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టి కోసం విరివిగా రుణ సదుపాయాలను అందించడం జరుగుతున్నది అన్నారు. విద్యాపరంగా ఉన్నత కోర్సులకు, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల సమయంలో ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు, ఉర్దూ భాషాభివృద్ధికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల నిర్వాహకుల బృందాన్ని మంత్రి ఫరూక్ అభినందించారు. కంపానియన్ సంస్థ సేవలను ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు, కడప ప్రాంతాలలో కూడా విస్తరింప చేయాలని మంత్రి సూచించారు. ముస్లింలు అన్ని రంగాలలో రాణించడానికి వీలు కలిగించే అన్ని కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ముస్లిం సామాజిక వర్గానికి విద్య, క్రీడలు, వ్యాయామం తదితర రంగాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్, ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా కంపానియన్ షిప్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రంలో ముస్లిం సమాజం తరపున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారి ప్రతిభను జనాల్లోకి తీసుకొని వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో కూడా కంపానియన్ షిప్ సంస్థ నిర్వహిస్తుందని సి. సి. సి. అవార్డుల నిర్వాహకులు షబ్బీర్, సిరాజ్,మన్సూర్ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు- మంత్రి ఫరూక్ : దీపావళి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, ఇలా అన్ని రంగాలు చీకట్లో మగ్గిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడుల వరద, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఏపీలో అడుగు పెట్టడం, రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులందరిసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వెలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు.

అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను దగ్గర చేశారు.

చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు : కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఆనాడు చాలా మంది ఎగతాళి చేశారు. ఫ్లైఓవర్లు కడితే అభివృద్ధి జరిగినట్లా, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుందని ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారి నోటి నుంచి మాట రావడం లేదు. ఆయన వయస్సు 75 అయినా ఇప్పటికీ 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది యువకులం ఉన్నాం. ఇప్పటికీ ఆయన స్పీడ్ ను మేం అందుకోలేకపోతున్నాం. ఆయన క్వాంటం కంప్యూటింగ్ అంటే నాకే అర్థం కాలేదు. నేను చాట్ జీపీటీలో వెతికాను. అందుకే ఆయనను విజనరీ అంటాం. ఇంకొకరిని ప్రిజనరీ అంటాం. అర్థం అయిందా రాజా! అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐ లు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అంటారు. నేను మాత్రం మిమ్మల్ని ఎంఆర్ఐ లు అంటాను. ఎంఆర్ఐ లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సముద్రాలు దాటినా సొంత ఊరు, సొంత రాష్ట్రం అంటే మీకు ప్రేమ. చంద్రబాబు గారిని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసినప్పుడు మీరంతా ఎంతో బాధపడ్డారు. ఆస్ట్రేలియా లోని ప్రతి సిటీ లో మీరు నిరసన కార్యక్రమాలు చేశారు. మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆ రోజు హైదరాబాద్ లో 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. అప్పుడే ప్రజలకు సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందాలని సంకల్పించాను. సొంత రాష్ట్రాన్ని కాపాడేందుకు 2024 ఎన్నికలను మీ సొంత ఎన్నికల్లా భావించారు. మీరే ఒక ఎమ్మెల్యేగా, ఎంపీగా నిలబడితే ఎంత కష్టపడతారో అదే విధంగా ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టపడ్డారు. కూటమి గెలుపుకోసం అహర్నిశలు కష్టపడ్డారు. దాని ఫలితమే ఈ రోజు 94శాతం సీట్లు గెలిచాం. మేం గెలుస్తామని తెలుసు కానీ.. ఇలాంటి వేవ్ వస్తుందని ఊహించలేదు. దీనివెనుక ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టం ఉంది.

ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి : మీరు మాకు అద్భుతమైన మాండేట్ ఇచ్చారు. 50 మంది ఎమ్మెల్యేలు మొదటిసారి గెలిచారు. అందులో నేనూ ఒకడిని. 25 మంది మంత్రుల్లో 17 మంది మంత్రులు కొత్తవారు. కసితో, పట్టుదలతో పనిచేస్తున్నాం. 1995లో ఏ మ్యాజిక్ అయితే చంద్రబాబు గారు చేసి తెలుగువారిని తలెత్తుకుని తిరిగేలా చేశారో.. అదే మ్యాజిక్ చేయాలని

అహర్నిశలు కష్టపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. రెండింటినీ కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి. గత 16 నెలలుగా మీరు చూస్తే.. ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్ ను ఒక ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం. నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, కృష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను ఢిఫెన్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్ తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా తీర్చిదిద్దుతోంది మీ ప్రజా ప్రభుత్వం.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం : ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలో చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ఉంది. కేంద్రంలో నరేంద్ర మోదీ గారు, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారు.. ఇద్దరూ కలిసికట్టుగా ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం, రైల్వే జోన్ ను ఏర్పాటుచేసుకున్నాం, ఆగిపోయిన అమరావతి పనులు తిరిగి ప్రారంభించాం. ఐదేళ్లలో పోలవరం పనులు కూడా పూర్తిచేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకెళ్తాం.

కేంద్ర సహకారం వల్ల గూగుల్ సిటీ రాష్ట్రానికి వచ్చింది : కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నాం. వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారం. గూగుల్ ను ఏపీకి రావాలని నేను కోరినప్పుడు కేంద్రంలో కొన్ని చట్టాల్లో సవరణలు చేయాలని చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రధానితో మాట్లాడారు. అప్పుడు ప్రధాని స్వయంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారితో మాట్లాడి చట్టాలను సవరించే పరిస్థితి. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఇదేవిధంగా జరిగింది. ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి వచ్చింది. మరోవైపు నాకు సోదర సమానుడైన పవనన్న. ఒక క్లారిటీతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని చెప్పారు. పొత్తు ఉన్నప్పుడు చిన్న, చిన్న సమస్యలు ఉంటాయి. వచ్చే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా ఏపీని ముందుకు తీసుకెళ్దామని పదేపదే చెబుతున్నారు. అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రం నెం. 1గా ఉండాలనేదే ఏకైక అజెండా. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. గత ఐదేళ్లు మనం తలదించుకుని బతికిన పరిస్థితి. పీపీఏలను రద్దు చేశారు. అనేక ప్రాజెక్టులను రద్దు చేశారు. దానివల్ల ఏపీతో పాటు దేశం కూడా తీవ్రంగా నష్టపోయింది. అలాంటి పరిసితి రాకుండా ఉండాలనే లక్ష్యంతో పవనన్న, చంద్రబాబు గారు కలిసికట్టుగా పరిపాలిస్తున్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి : మీరు మీ కంపెనీల్లో బ్రాండ్ అంబాసిడర్స్ కావాలని ఇక్కడున్న వారిని కోరుతున్నా. ఆంధ్ర రాష్ట్రం గురించి మాట్లాడండి. మీరు మాట్లాడితే మార్కెటింగ్ ఈజీ నాకన్నా. ఏదైనా కంపెనీ దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకున్నప్పుడు మాకు తెలియజేయండి. ఆ డీల్ క్లోజ్ చేసే బాధ్యత మేం తీసుకుంటాం. గడచిన ఐదేళ్లు మీరు మాతో కలిసి పోరాడారు. మనం మన రాష్ట్రాన్ని కాపాడుకున్నాం. ఇప్పుడు కలిసికట్టుగా మన రాష్ట్రాన్ని మనం పునర్ నిర్మాణం చేయాలి. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. అద్భుతమైన అవకాశాలు ఉంటాయి. ఏదీ అంత సులభం కాదు. నా జీవిత ప్రయాణం చూస్తే మీకు అర్థమై ఉంటుంది. కష్టపడదాం. ఒక ఫోకస్ తో పనిచేద్దాం. ఎదురుదెబ్బలు తగిలినా నిలబడదాం. మన రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందాం.

గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం : నాకు గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం. ఏపీఎన్ఆర్టీలో మీకు మద్దతుగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తాం. దానిని ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డుకు లింకప్ చేస్తాం. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తే నేను మీకు అండగా నిలబడతా. ఒక్కసారి ఏపీలో పెట్టుబడులు పెడితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఆస్ట్రేలియా లో సుమారు 75 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. న్యూజిలాండ్ లో 25 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. 21 వేల మంది తెలుగు విద్యార్థులు ఆస్ట్రేలియాలో చదువుకుంటున్నారు. మీకు ఏపీ ఎన్ఆర్ టీ ఎప్పుడూ అండగా నిలబడుతుంది. ఓంక్యాప్ ద్వారా లక్ష మందికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రోజు మీ ముందు ఉన్నానంటే కారణం ఆస్ట్రేలియా ప్రభుత్వం. ఐదేళ్ల నుంచి స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ కు రావాలని ఆహ్వానిస్తున్నారు. ఇప్పుడు అనేక యూనివర్సిటీలను కలుస్తున్నాం. అందరం కలిసకట్టుగా పనిచేస్తే చరిత్రను తిరగరాయవచ్చని అన్నారు. అనంతరం పలువురు ప్రవాసాంధ్రులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్. జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్ టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్ తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ చేపట్టిన మెగా డీఎస్సీ ఓ సువర్ణాధ్యాయం

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉపాధ్యాయ వృత్తిలోకి నూతనంగా ప్రవేశించిన,ప్రతి ఓక్కరు, విద్యారంగంలో మెరుగైన మార్పుల సాధనలో భాగస్వామ్యం వహించి, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. మెగా డిఎస్సీ నిర్వహించిన, 150,రోజుల్లో, విజేతలకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించడం, చారిత్రాత్మకం అన్నారు. విద్యా, ఐటి, శాఖామంత్రి లోకెష్ బాబు, కూటమి పాలకులు, మెగా డీఎస్సీ ని, ఓ సవాల్ గా స్వీకరించి, సాధించిన విజయమన్నారు. గతంలో లేని విధంగా బదిలీలకు కూడా చట్టబద్ధత తెచ్చిన ఘనత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నూతన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల,గౌరవాన్ని పొందేలా, విధి నిర్వాహణలో,తమ నైపుణ్యాన్ని చూపాలన్నారు. ప్రాథమిక పాఠశాల దశలో, చిన్నారుల మనస్సులో చోటు సాధించే, గురువులను, ఆవిద్యార్థులు జీవితకాలం గుర్తుంచు కుంటారని, బహిరంగ

వేదికలపై, గుర్తు చెసుకుంటారని, అంతటి ప్రాధాన్యత ఉన్న, గురు స్థానంలో, ఉన్నతంగా రాణిస్తు, సమాజ వికాస దీపికలు కావాలని అభినందనలు తెలిపారు. ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఎంఈఓ 2, జయంత్ బాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్ తమ ప్రసంగాలలో, విజేతలకు అభినందనలు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో పలువురు,విజేతలు , మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించిన ఆనందాన్ని, మీడియాతో పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, లోకేష్ బాబుకు,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, మెగా డీఎస్సీ విజేతలు 62మందిని,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో విజేతల కుటుంబ సభ్యులు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఏఐకి చిరునామాగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, స్పేస్, డ్రోన్,

ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సు : పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం

(మొదటి పేజీ తరువాయి)

బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్నగాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివృద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, టాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ సి హెచ్. దుర్గ ప్రసాద్, నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, టిడిపి పార్టీ నూజివీడు పట్టణ అధ్యక్షులు జగదీశ్, ప్రముఖులు వాసు, ప్రభు, ఆది, ఇళయరాజా, ప్రసాద్, వేణు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలులితెలిపిన డిప్యూటీ సీఎం

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ– తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి.

ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

అక్టోబర్ నెల పక్షవాత మాసం

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)

అక్టోబర్ నెలను పక్షవాత అవగాహనా మాసంగా జరుపుకుంటామని ప్రముఖ న్యూరోలాజిస్ట్, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షులు డా. పి. విజయ ఆదివారం తెలిపారు.

పక్షవాత అవగాహనా మాసం సందర్భంగా అక్టోబర్ 19 నుండి 29 వరకు "బ్రెయిన్ క్యాంపు ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షులు డా. విజయ , లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మెన్ డాక్టర్ రాఘవశర్మ , లలిత హాస్పిటల్ డీన్ డాక్టర్ ఎన్ .శ్రీనివాసరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. ఆర్. రాజు తో కలిసి అంబులెన్సు జెండా ఊపి ప్రారంభించారు.

ఈసందర్భంగా డా. విజయ మాట్లాడుతూ

"పక్షవాతం అంటే బ్రెయిన్ స్ట్రోక్. ఇది ఎవరికైనా, ఏ వయసు వారికైనా సంభవించవచ్చు. ప్రతి నలుగురిలో ఒకరికి పక్షవాతం వస్తుంది. అందులోనూ 25 శాతం మంది 50 సంవత్సరాల లోపువాళ్లే కాబట్టి 30 సంవత్సరాలు దాటినవారు అందరూ వారి వారి రిస్కు తెలుసుకుంని జాగ్రతలు తీసుకుంటే 80 శాతం పక్షవాతాలు నివారించవచ్చు. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీక్లబ్, అంకినీడు స్ట్రోక్ సెంటర్, పి.కుటుంబరావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "బ్రెయిన్ క్యాంపు ఆన్ వీల్స్" అనే కార్యక్రమం చేపట్టారు. ఈ పదిరోజులు గుంటూరు లోని వివిధ ప్రాంతాలలో నిర్వహించ బడుతుంది. పుర ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని విజ్ఞప్తి. "బ్రెయిన్ క్యాంపు ఆన్ వీల్స్" ద్వారా బిపి, షుగర్, బి ఎం ఐ, డైట్ కౌన్సిలింగ్ చేసి రిస్క్ కార్డ్ అందజేయడం జరుగుతుంది. రిస్క్ ఆధారంగా జాగ్రత్తలు తీసుకోవడంవల్ల పక్షవాతం బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. పక్షవతాన్ని నివారించండి మెదడును కాపాడుకోండి అని పిలుపునిచ్చారు. బి ఈ ఎఫ్ ఏ ఎస్ టి (బి బ్యాలెన్స్, ఏ అలయన్స్, ఈ ఐస్, ఎఫ్ ఫేస్, ఏ ఆర్మ్స్, ఎస్ స్పీచ్ టి టైం) అనే నినాదం ద్వారా పక్షవాత లక్షణాలు గుర్తించి 4 1/2 గంటలు లోపు (గోల్డెన్ అవర్) చికిత్స చేయగలిగితే సాధారణ స్థితికి రావచ్చని చెప్పారు.

లలితా హాస్పిటల్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో హాస్పిటల్ సిబ్బందితో పాటుగా లలితా నర్సింగ్ కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థులకు పక్షవాతం పై అవగాహన కల్పించి, పక్షవాతం రాకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజు మాట్లాడుతూ "ఇలాంటి ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయి. పక్షవాతం వంటి ప్రాణాంతక సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలగాలి. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థగా మేము కూడా ఈ అవగాహనా కార్యక్రమాలకు పూర్తి మద్దతు ఇస్తామని, అవసరమైన చోట వాలంటీర్ సపోర్ట్ అందిస్తామని" తెలిపారు. కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్య అవగాహన మరింత పెరుగుతుంది అని డాక్టర్ రాఘవశర్మ సూచించారు.

ముస్తాబవుతున్న బ్రాడీపేట రహదారి

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :హార్ట్ ఆఫ్ ది సిటీగా గుంటూరు నగరంలో ప్రఖ్యాతిగాంచిన బ్రాడీపేట 4వ లైనుకి పట్టిన రాజకీయ గ్రహణం ఎట్టకేలకు వీడింది. స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) చొరవతో మిగిలిపోయిన బీటీ రోడ్డు పనులు తిరిగి ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి.

నిజానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నసమయంలో బ్రాడీపేట నాలుగవ లైన్ విస్తరణ పనులు మొదలయ్యాయి. అప్పట్లో పనులు 14వ అడ్డరోడ్డు వరకు వచ్చిన తర్వాత రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక నాటి నుంచి బ్రాడీపేట మెయిన్ రోడ్డుకు మోక్షం కలగలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ఫలితంగా స్థానికులే కాక నిత్యం పలు పనుల నిమిత్తం బ్రాడీపేటకు వచ్చిపోయే ప్రజలు సైతం తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.

దీనిపై స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) చొరవ చూపి, సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి, చిట్ట చివరికి బ్రాడీపేట రోడ్డును పరిష్కార బాట పట్టించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మొదలైన పనులను ఆచారి పర్యవేక్షించారు. కాంట్రాక్టర్ కిరణ్ కుమార్‌కు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఆయన వెంట పండ్ల నారాయణ, కరుణశ్రీ తదితరులు ఉన్నారు.

సాంస్కృతిక, కళారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాజాం శాసనసభ్యులు కోండ్రు మురళి కళాకారుల అభ్యున్నతి కోసం అందించిన ప్రతిపాదనలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో కళారంగం అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని స్థానిక నాయకులకు, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణకు సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి సంబంధిత అంశాలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంగికం, అభినయం, వాచకంల సమ్మేళనమే కళ అని మంత్రి దుర్గేష్ అన్నారు. అందమైన రూపంతో పాటు మంచి కంఠస్వరం, హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేదే కళ అని అభివర్ణించారు. అంతరించిపోతున్న కళను, కళాకారులను గౌరవించడంతో పాటు మానవ జీవితాల్లో కళ ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. సుస్థిరమైన సమాజ నిర్మాణం కోసం సాహిత్యం, కళలు, సంస్కృతి, వారసత్వ సమ్మేళనాలు, కళాత్మకమైన ఉత్సవాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలుపుతూ కళల విలువ నేటి యువత తెలుసుకోవాలన్నారు.

గత ప్రభుత్వ హయాంలో కళలకు ప్రాధాన్యతనివ్వలేదని, కళారంగాన్ని పట్టించుకోలేదని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వంలో కళలకు, సాంస్కృతిక పునరుజ్జీవనానికి పెద్దపీట వేస్తున్నామని,కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామన్నారు. గత ప్రభుత్వం కళాకారులకు ప్రత్యేకంగా ఇచ్చే పెన్షన్‌ను అందరితో పాటు ఇచ్చే పెన్షన్లలో కలిపారని ఓ కళాకారుడి ఆవేదనను మంత్రి దుర్గేష్ ప్రస్తావించారు. కళాకారులకు డబ్బు ముఖ్యం కాదని కానీ కళాకారులు అన్న పేరుతోనే పెన్షన్ ఇస్తేనే తమకు

ఆత్మగౌరవంగా ఉంటుందని చెప్పిన మాటలను తాను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్ది అతి త్వరలోనే కళాకారుల పేరుతోనే గౌరవ వేతనంగా అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని కళాకారులకు, కళారంగానికి పూర్తిగా సహకారం అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. కళలకు పట్ల కూటమి ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందన్నారు. కళలకు జీవం పోసే దిశగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కళాకారులను అవార్డులతో సత్కరిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన ప్రతి సందర్భంలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను ఏపీకి కేటాయించాలని విజ్ఞప్తి చేయగా అందుకు సూత్రప్రాయంగా అంగీకరించారని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా వచ్చి తీరుతుందన్నారు. ఎంతో మంది లబ్ద ప్రతిష్టులను తయారు చేసిన సంస్థగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ద్వారా సినిమా ఇండస్ట్రీలో పేరుగాంచిన నటుడు నజీరుద్దీన్ షా వచ్చారని గుర్తుచేశారు.

కళలకు కాణాచి అయిన ఉత్తరాంధ్ర ప్రాంతం గురించి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కళల ద్వారా ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని తీసుకొచ్చిన ప్రాంతంగా అభివర్ణించారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో స్థానిక మాండలికంతో పాడే పాటలు ఎంతో మందిని ఆకట్టుకున్నాయన్నారు. ఈ సందర్భంగా జనపదమే జానపదమని నమ్మి ఏం పిల్లడో ఎల్దమొస్తవా అంటూ ఉత్తరాంధ్ర జానపదాలకు గజ్జెకట్టి జనాలను ఉర్రూతలూగించిన విప్లవకవి వంగపండు ప్రసాదరావు పాటలను ఉదహరించారు.

కళాకారులను పోషించాలి.. వారికి బాసటగా నిలబడాలన్న ఆలోచనతో కళాకారులకు ఒక రోజు ముందుగానే దీపావళి తీసుకొచ్చిన రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళిని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. కళారంగానికి ఇతోధికమైన సేవలు అందించడంతో పాటు కళాక్షేత్రానికి స్థలంతో పాటు కళాక్షేత్రం నిర్మించిన నాటక రంగ కళాకారుడు, పద్మనాటక పద్మశ్రీ యడ్ల గోపాలరావు కృషిని కొనియాడారు. చాలా మంది కళాకారులకు జి. యమ్. ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రం మంచి వేదిక అవుతుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళలను పోషించాలన్న ఉద్దేశంతో 7 రోజుల పాటు ఈ కళాక్షేత్రంలో వారోత్సవాలు నిర్వహించాలని సూచించారు. నిరంతరం కళా ప్రక్రియలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాటకాలను ప్రజలందరికీ తెలియజేయాలని ఈ క్రమంలో ఏపీ సాంస్కృతిక శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.

జి. యమ్. ఆర్ వరలక్ష్మి కళాక్షేత్రం లో కేవలం నటనలు ప్రదర్శించడమే కాకుండా ఔత్సాహిక కళాకారులకు జానపద కళలు, కూచిపూడి నృత్యాల్లో తర్ఫీదు అందించేందుకు నటనా శిక్షణాలయం కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచానికి తెలుగు జాతి గొప్పతనాన్ని తెలిపేందుకు నూతనంగా వచ్చే కళాకారులను సమగ్రమైన కళాకారులుగా తీర్చిదిద్దాలన్న నిర్ణయం గర్వించదగినది అన్నారు.

ఏపీలో కళలకు పుట్టినిల్లు ఉత్తరాంధ్రతో పాటు రాజమహేంద్రవరం అని మంత్రి దుర్గేష్ తెలిపారు. కళారంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మహానటుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలోని నాయకులు మీరైతే, నవతరం నాయకుడు, స్వయాన కళాకారుడు అయిన పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలోని సభ్యుడిని తానని చమత్కరించారు.

కూటమి పాలనలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని మంత్రి దుర్గేష్ అన్నారు. కళాకారులను పోషించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు. అందుకు అవసరమైన చర్యలు తాను తీసుకుంటానన్నారు. ఉత్తరాంధ్ర కళాకారులకు ప్రత్యేక స్థానం ఉందని, వాటిని గౌరవించి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అంతకుముందు విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, స్థానిక జనసేన పార్టీ ఇంచార్జ్ పొగిరి సురేశ్, జిల్లా కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు.

కార్యక్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ,ఏఎంసీ ఛైర్మన్ బుర్రా నారాయణరావు, నాటక రంగ కళాకారుడు, పద్మనాటక పద్మశ్రీ యడ్ల గోపాలరావు, కూటమి నాయకులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

అందరి జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి

○ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): దీపావళి పండుగ ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆకాక్షించారు. కాలుష్యం లేని దీపావళి... ఆనందమైన దీపావళిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని అన్నారు.

ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా ప్రజలు హరిత టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రమాదాలకు గురి కాకుండా దీపావళి జరుపుకోవాలని కోరారు. దీపావళి పండుగ ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు, ఆనందం తీసుకురావాలని వాంచించారు. ఆనందమయ దీపావళికి క్రింది మార్గదర్శకాలు పాటించాలి.దీపావళి పండుగ సందర్భంగా విక్రయదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

దీపావళిలో ఇలా చేయాలి

లైసెన్స్ కలిగి ఉన్న విశ్వసనీయ అమ్మకందారుల నుండి బాణసంచా కొనుగోలు చేయాలి.

బాణసంచా వినియోగాన్ని ఎల్లప్పుడూ పెద్దలు పర్యవేక్షించాలి

బాణసంచాపై ముద్రించిన భద్రతా జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలి.

బాణసంచా కాల్చడానికి కొవ్వొత్తి లేదా అగర్బత్తిని వాడాలి. ఒక బకెట్ నీటిని అందుబాటులో ఉంచండి ఏరియల్ బాణసంచాను సురక్షిత ల్యాండింగ్ జోన్లో ఉపయోగించాలి

బాణసంచాను నీటిలో నానబెట్టి వాటిని సరిగ్గా పారవేయండి.

ఇలా చేయకూడదు

.రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల మధ్య శబ్దాలను వెదజల్లే బాణాసంచా పేల్చవద్దు

బాణాసంచాను చేతిలో పట్టుకొని కాల్చవద్దు. వాటిని క్రింద పెట్టి, ఆపై వాటిని మండించి, దూరంగా నడవండి

బాణసంచా కాల్చడానికి ఏదైనా కంటైనర్లో పెట్టవద్దు. ఏదైనా పనిచేయని బాణాసంచాను విడిచిపెట్టవలెను

బహిరంగ ప్రదేశంలోకి వెళ్ళే పథంలో అంతరాయం కలిగించే కట్టడాల ప్రవేశం, కిటికీలు దగ్గర ఎప్పుడూ ఏరియల్ (ఓవర్ హెడ్ అడ్డంకులు చెట్లు, ఆకులు, తీగ మొదలైనవి) బాణసంచా కాల్చవద్దు. భవనం/ఇండ్లు, కిటికీల వద్ద ఇతర బాణసంచా కాల్చకండి. ఓపెన్ గ్యారేజ్ డోర్/ విండో ఏరియల్ బాణసంచాను లోపలకు ఎగరడానికి అవకాశం ఇస్తుందిఇంటి లోపల ఎప్పుడూ బాణసంచా ఉపయోగించవద్దు

బహిరంగ మార్గంలో కాకుండా ఆరుబయట బాణాసంచా ఉపయోగించాలి.

ఎప్పుడూ బాణసంచాతో ప్రయోగాలు చేయవద్దు లేదా స్వంతంగా బాణసంచా తయారు చేయవద్దువెలగని బాణసంచాని మళ్లీ వెలిగించవద్దు (15 నుండి 20 నిమిషాలు వేచి ఉండి), ఆపై దానిని ఒక బకెట్ నీటిలో నానబెట్టండి నకిలీ బాణాసంచా ఉపయోగించవద్దు

పిల్లలను ఒంటరిగా బాణసంచా కాల్చడానికి అనుమతించవద్దు

ప్రజలు, విక్రయదారులు సురక్షిత చర్యలు తీసుకుని దీపావళిని ఆనందంతో, సంతోషంతో జరుపుకోవాలని కోరారు. ఎటువంటి ప్రమాద పరిస్థితులకు తావివ్వరాదని కలెక్టర్ సూచించారు.

సత్యభామ నరకాసురుడిని వధించింది ఇక్కడే.. !

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): .నరకాసురుణ్ణి వధించిన ప్రజలంతా ఆనందోత్సాహాలతో దీపావళి పండుగ చేసుకుంటారు. ఆ తరవాతి కాలంలో.. ఇది దీపాల పండుగగా, టపాసులు కాలుస్తూ ఇంటిల్లిపాది ఆనందంగా చేసుకొనే వేడుకగా మారింది శ్రీకృష్ణుడు, సత్యభామ నరకుణ్ణి వధించారని అందరికీ తెలిసిందే. కానీ ఎక్కడ వధించారో తెలుసా? దీపావళి పర్వదినం వేళ ఆ విశేషాలు మీకోసం. అందిస్తున్నాం.

సత్యభామ యుద్ధం చేసింది ఇక్కడే..!

ద్వాపరయుగంలో నరకుడు ప్రాగ్జ్యోషికపురం అనే ప్రాంతాన్ని పాలించేవాడు. నరకుడు శివుడి కోసం ఘోర తపస్సు చేసి, తల్లి వల్ల తప్ప మరొకరి వల్ల మృత్యువు సంభవించకూడదనే వరాన్ని పొందుతాడు. ఒకనాడు నరకుడు వేటకు వెళ్లగా జంతువుని చంపడానికి వేసిన బాణం గురితప్పి ద్విముఖుడు అనే బ్రాహ్మణుడికి తగిలి మరణిస్తాడు. విషయం తెలుసుకున్న నరకుడు బ్రహ్మహత్యాపాతకం నుంచి విముక్తి పొందడానికి ఏం చేయాలో చెప్పాలని గురువును ఆశ్రయిస్తాడు. జరిగింది తెలుసుకున్న గురువు కృష్ణానదీ తీరంలో భూమి నుంచి ఉద్భవించిన శివలింగం ఉంది. ఆ స్వామిని పుష్కరకాలం పాటు అర్చించడం ద్వారా ఈ దోషం నుంచి విముక్తి పొందగలవని చెబుతాడు. దీంతో నరకుడు కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నడకుదురు చేరుకుని పృథ్వీశ్వరస్వామిని ఆరాధిస్తూ ఉంటాడు. ఆ కాలంలోనే తనకున్న రాక్షస ప్రవృత్తి వల్ల ఆ ప్రాంతంలోని మహిళలను బంధించి, హింసించసాగాడు. దీంతో భయభ్రాంతులకు గురైన వారంతా తమను రక్షించాలని శ్రీకృష్ణుడిని వేడుకుంటారు. సత్యభామా సమేతుడై అక్కడకు వచ్చిన స్వామి.. మహిళలందరినీ ఆ రాక్షసుడి బారిన నుంచి రక్షిస్తాడు.

అందుకు ఆగ్రహించిన నరకాసురుడు శ్రీకృష్ణ భగవానుడిపై యుద్ధానికి సిద్ధపడతాడు. ఆ యుద్ధంలో శివుడి వరప్రభావం వల్ల శ్రీకృష్ణుడు కొద్దిసేపు స్పృహ కోల్పోతాడు. దీంతో ఆగ్రహించిన సత్యభామ కదనరంగంలోకి దూకి నరకుడిని

వధిస్తుంది. అందుకే ఈ ఆలయానికి నరకోత్తరక్షేత్రంగా పేరొచ్చింది. ఆశ్వయుజ శుద్ధ చతుర్దశినాడు నరకుని పీడ వదిలింది గనక ఆ రోజును నరక చతుర్దశి అని పిలుస్తారు. ప్రజలంతా ఆనందోత్సాహాలతో బాణసంచా కాల్చారు. అలా దీపావళి పర్వదినం వచ్చింది. కాలక్రమంలో నరకొత్తూరు, నరకదూరుగా ప్రస్తుతం నడకుదురుగా ప్రసిద్ధి చెందింది. నరక సంహారానికి గుర్తుగా నేటికీ ఇక్కడ నరకచతుర్దశి నాడు నరకాసురుడి దిష్టిబొమ్మను దహనం చేస్తారు. నరకాసుర సంహారం అనంతరం శ్రీకృష్ణుడు సత్యభామా సమేతుడై. ఇక్కడ వెలిసిన లక్ష్మీనారాయణులను పాటలీ పుష్పాలతో పూజలు చేశాడని పురాణ కథనం. ఆ తరవాత శ్రీకృష్ణుడు దేవవనం నుంచి పాటలీ వృక్షాలను తెచ్చి నడకుదురులో నాటాడట. శ్రీకృష్ణుడు పూజించినట్టు చెప్పే లక్ష్మీనారాయణుల విగ్రహాలు ఇక్కడి కార్తీక వనంలోని ఓ గుడిలో ఉన్నాయి.

అరుదైన పాటలీవనం దేశంలో పాటలీ వృక్షాలు చాలా అరుదు. కాశీ, నడకుదురు ప్రాంతాల్లో మాత్రమే కనిపించేవి. ఇప్పుడు కాశీలో కూడా పాటలీ వృక్షాలు అంతరించిపోయే స్థితిలో ఉన్నాయి. పాటలీ వృక్షాలను వేరొకచోట నాటినా అవి పెరిగిన దాఖలాలు లేవు. ఈ ప్రాంతంలో మాత్రం ఇప్పటికీ చాలా పాటలీ వృక్షాలు వనంలా పెరుగుతున్నాయి. కార్తీక మాసంలో పూసే పాటలీ పుష్పాలతో పృథ్వీశ్వర స్వామికి పూజలు చేస్తారు. పృథ్వీశ్వరుని పూజకు కార్తీక మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా భక్తులు భావిస్తారు. ఆలయం చెంతనే ఉన్న కార్తీక వనంలో వందలాదిగా ఉన్న ఉసిరి చెట్లు వేలాది మందికి ఆతిథ్యాన్నిస్తాయి. కార్తీకంలో ఇక్కడి వనాల్లో సహపంక్తి భోజనాలు చేస్తారు. ప్రశాంతమైన వాతావరణంలో అరుదైన ఉసిరి, పాటలీ వృక్షాలతో నిండిన ఈ వనాల్లో భోజనాలు చేయడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా ఎంతోమంది వస్తుంటారు.

నడకుదురు ఎలా చేరుకోవాలి? కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం నడకుదురులో ఉన్న శ్రీ పృథ్వీశ్వరస్వామి ఆలయం విజయవాడకు 55 కిలోమీటర్ల దూరంలో ఉంది. విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ నుంచి అవనిగడ్డకు (కరకట్ట ఎక్స్‌ప్రెస్) ప్రతి 30 నిమిషాలకు ఒక ఆర్టీసీ బస్సు సదుపాయం ఉంది. ఈ బస్సులో ప్రయాణించి మార్గ మధ్యలో నడకుదురు చేరుకోవచ్చు. అవనిగడ్డ వెళ్లే ఆర్టీసీ బస్సు ద్వారా విజయవాడ నుంచి ఉయ్యూరు, పామర్రు, కూచిపూడి, చల్లపల్లి మీదుగా కూడా ఆలయానికి చేరుకోవచ్చు.

దీపావళి శుభాకాంక్షలు

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :రాష్ట్రంలోని ప్రజలందరికీ శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషి తనలోని అజ్ఞానాంధకారాన్ని జ్ఞాన దీపాలతో తొలగించుకోవాలనే గొప్ప సందేశం ఇచ్చే పండుగ దీపావళి అని ఆయన తెలిపారు. చీకటి వెలుగుల సమాహారమైన సమాజంలో ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని.. వెలుగుల పండుగ తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలి

బాపట్ల,(జర్నలిస్ట్ ఫైల్): కులమతాలకు అతీతంగా జరుపుకునే దీపావళి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా గెలుపుకోవాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. దీపావళి పండుగ ను పురస్కరించుకొని టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండాలని, కాటన్ దుస్తులు ధరించి తగు జాగ్రత్తలు తీసుకొని టపాసులు కాల్చుకోవాలని వివరించారు. గాజు వస్తువులలో ,ప్లాస్టిక్ వస్తువులలో టపాసులను పెట్టి పేల్చవద్దని ప్రమాదాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండగను జరుపుకోవాలని సతీష్ ప్రభాకర్ తెలిపారు.

ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

బాపట్ల,(జర్నలిస్ట్ ఫైల్):సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తినిస్తూ వెలుగును పంచే దీపావళి పండుగను ప్రజలంతా సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన. నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ

సరైన జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అదికారులకు,ఉద్యోగస్తులకు మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

యువతే దేశానికి విశిష్టశక్తి

తెనాలి (జర్నలిస్ట్ ఫైల్): భారతదేశానికి యువతే విశిష్టమైన శక్తి అని,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం, విశ్వ గురుస్థానానికి చేరుకుంటుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి టి. అనంతాచార్యులు పేర్కొన్నారు. స్థానిక బోస్ రోడ్ లోని, నూకలరామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో, ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో ఆత్మనిర్భర భారత్ సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా కో కన్వీనర్, పొట్టి మూర్తిలక్ష్మీశ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తమిరిశఅనంతాచార్యులు తమ సుధీర్ఘ ఉపన్యాసంలో, దేశాభివృద్ధిలో, యువత ప్రాధాన్యత అంశాలు ప్రస్తావించారు.

ఆత్మనిర్భర భారత్ సమావేశాలు దేశవ్యాప్తంగా, ప్రతీ చోటా, మాజీ ప్రధాని, అటల్ జీ, జయంతి వరకు, కొనసాగుతాయన్నారు. యువతను చైతన్య పరుస్తు, వారి ద్వారా భారతదేశం మహోన్నతంగా ఎదిగే దేశమనే విధానం, వారిలో, పాదుకొల్పాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టాక, దేశంసాధించిన విజయాలను వివరించారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

- సాయిశానిటేషన్ ఉద్యోగులకు బట్టలు పంపిణీ
- సాయి శానిటేషన్ సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ అధ్యక్షులు పంచానంద్

నెల్లూరు రూరల్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

ఉద్యోగులు,కార్మికుల ఆరోగ్య భద్రత,సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నామని ,వారికి నిరంతరం అండగా ఉంటామని సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పంచానంద్ అన్నారు. కృష్ణపట్నం పోర్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ లో పని చేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు,నిరుపెదలైన వారికి సుమారు 150మందికి పైగా నూతన వస్త్రాలను సంస్థ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ దీపావళి పండుగా సందర్భంగా అందరికి మేలు జరగాలని, ప్రతికుటుంబం, ప్రతి ఇంట్లో దీపావళి కాంతులు వెల్లు విరావాలని అకాంక్షించారు. అధ్యక్షులు పంచానంద్ మాట్లాడుతూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు కృష్ణపట్నం,తిరుపతి రైల్వే స్టేషన్ లో పని చేస్తున్న వారికే కాకుండా తమ సంస్థలో తదిత ప్రాంతాల్లో పని చేస్తున్న తమ సంస్థ ఉద్యోగులకు నూతన దుస్తులు అందజేయడం సంతోషంగా ఉంద న్నారు కార్మికులకు మేలు చేయడంతో పాటు వారి సంక్షేమాని అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సెక్రటరీ మున్నిదేవి,కమీటీ సభ్యులు రేఖ దేవి,నిర్వహకులు ప్రేమ్ కుమార్,లక్ష్మణ్ షా, తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన తుడా చైర్మెన్ కృషి

పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన బ్లుష్లాజ్ హొటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు

తిరుపతి, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఇటీవల ఢిల్లీలో జరిగిన సమ్మిట్ లో పాల్గొని, అక్కడ వివిధ జాతీయ స్థాయి కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్లుష్లాజ్ హొటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులకు తుడా టవర్స్ లో జరుగుతున్న పనులను వివరించి, పెట్టుబడులకు సరైన ప్రదేశం అని తెలియజేశారు. తుడా టవర్స్ ప్రాజెక్ట్ తిరుపతి అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించనుందని, ఆధునిక వసతులతో కూడిన స్మార్ట్ బిల్డింగ్ గా రూపుదిద్దేందుకు పనులను చేపడుతున్నట్టు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.సానుకూలంగా స్పందించిన ఆ సంస్థ ప్రతినిధులు శనివారం తిరుపతికి విచ్చేసి తుడా టవర్స్ ను పరిశీలించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తోను ఇతర అధికారులతోనూ సమావేశమై చర్చించారు. అభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో తమ సంస్థను పెట్టుబడులకు ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి శ్రీకాంత్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,తుడా అధికారులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మైలవరం, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

మైలవరం లో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయం నందు లబ్ధిదారులకు టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి సిఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో సత్వరమే ఆర్థిక సహాయం అందుతుందన్నారు. మైలవరంలోని ఏం. సాగర్ రూ.30,800/- ఇస్లావత్ జగన్ లకు 42,800/-లను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగు యువత పాల్గొన్నారు.

అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

అమరావతి, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

రెడ్ బుక్ ఆగడాలను డిజిటల్ బుక్ ద్వారా నమోదు చేద్దాం

- కూటమి ప్రభుత్వ అరాచకాలపై ఉద్యమం
- ప్రజల తరపున పోరుకు సిద్ధంగా గ్రామస్థాయి ,వార్డు,మండల,జిల్లా పార్లమెంట్ కమిటీలు
- శ్రీకాళహస్తి, మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో శనివారం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో నుండి మరియు టౌన్ నుండి వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ముందుగా గ్రామస్థాయి, వార్డు, మండల కమిటీల నియామకాలను ఎలా చేయాలనేది ఏవి ద్వారా వైయస్సార్సీపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వ చుట్టాలపై ఉద్యమం ఉధృతం చేసేందుకు గ్రామస్థాయి, వార్డు,మండల కమిటీల నియామకాలను త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు అనుబంధ సంఘాల అధ్యక్షులు చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ కేసులు అరెస్టుపై పోరాటం సాధించేందుకు జగనన్న సైన్యం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి అక్రమాలను అడ్డుకుంటూ నకిలీ మద్యంపై ఉద్యమిస్తామని తెలిపారు అలాగే ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమిష్టిగా పోరాటం చేస్తూ కార్యకర్తలకు అడుగడుగున అండగా నిలుస్తామన్నారు .కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదని నిరంకుశ పాలనకు మంగళం పాడే వరకు విశ్రమించమని అన్నారు. ప్రజలకు సంక్షేమ అందించడమే అజెండాగా జగనన్న పాలన సాగిందని భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుందని అన్నారు. అలాగే కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ వారి పాత్ర ప్రత్యక్షంగా ఉంటుం దన్నారు. జగనన్న చేసే యజ్ఞంలో మనం క్రియాశీల పాత్రదారులం కావాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని దోచుకుంటుందని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త అప్రమత్తగా ఉండాలని బూతు లెవల్లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. టిడిపి ఎల్లో మీడియా,సోషల్ మీడియా చేస్తున్న ఈ గ్లోబల్ ప్రచారం ను తిప్పి కొట్టాలన్నారు. రాబోయే జగనన్న ప్రభుత్వంలో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యమని జగనన్న మాటగా గ్రామస్థాయిలో తీసుకువెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, బర్రి సుదర్శన్ రెడ్డి,జడ్పీటీసీ సంధ్య రాణి,శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్,తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్,ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, రేణిగుంట సర్పంచ్ నగేష్,రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,రసూల్ ,వడ్ల తంగెల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి,మున్నా రాయల్,యువజన విభాగం అధ్యక్షుడు సురావారి సురేష్ , గోర, ఉత్తరాజి శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్,డిల్లీ బాబు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,ఖదీర్, ఎంపిటిసి షబ్బీర్ , అస్సన్,నాగరాజు,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మునికృష్ణ రెడ్డి, పెరుమాళ్ చౌదరి, డాక్టర్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, చింత రాజేంద్ర,ఫజల్, నారాయణ, శివ కుమార్ యాదవ్,గఫూర్,ముద్దుమూడి రవి, ట్రైలర్స్ శ్రీను,సర్పంచ్ శివ,వయ్యాల మనోహర్ రెడ్డి,పులి రామచంద్ర,అస్లాం, సుమాతమ్మ సునీత సింగ్,,సాగిర బి, షర్మిల ఠాగూర్,బిందు, పర్వీన్,రూప,కలావతి, బుజ్జమ,వహీదా,ఇంద్రాణి,మంచు సురేఖ, పర్వీన్ ,భారతమ్మ, దేవిక,ముని లక్ష్మి, మునిశేఖర్ రెడ్డి, రంగయ్య,జీవీకే రెడ్డి,జై కృష్ణారెడ్డి, అప్పిని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధి వికాసానికి ఉపయోగపడేవి సద్గ్రంథాలు

- హిందూ ధర్మ ప్రచార పరిషత్తు, కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి
- ఉప్పలపాడులో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

కర్నూలు, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

మానవుడికి దేహ వికాసంతో పాటు బుద్ధి వికాసం కూడా ఎంతో అవసరమని, అటువంటి బుద్ధి వికాసాన్ని కలిగించే సద్గ్రంథాలు మనకు మహర్షులు ఎన్నెన్నో అందించారని వాటిని అధ్యయనం చేయడం వల్ల ఋషు ల ఋణం కొంతైనా తీర్చుకున్న వారమవుతామని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం, ఉప్పలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముగింపు సంద ర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఽకమిటీ గౌరవాధ్యక్షులు, ఎ. నాగన్న, ఆలయకమిటీ అధ్యక్షులు అయ్యస్వామి, సేవకులు అయ్యన్న, లలితమ్మతో పాటు స్థానిక భక్తాదులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం నాణ్యత పెంచాలి

- ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ పాఠశాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్నం భోజనం బాగుండటం లేదని,భోజనం నాణ్యత లేదని అన్నం తినలేక పోతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించన ఆయన మధ్యాహ్నం భోజన పథకం పరిశీలించి అన్నాన్ని రుచి చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే వంట ఏజెన్సీ మార్చి భోజనం నాణ్యత పెంచాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు కూర్చునేందుకు బల్లలు లేవని, భోజనం చేసేందుకు షెడ్డు కూడా లేదని ఈ సమస్యలను తన దృష్టికి తీసుకు రాకపోవడం పట్ల విద్యాశాఖ అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ వంట షెడ్ నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని జిల్లా పరిషత్ అధికారులతో మాట్లాడి బెంచీలు, బల్లలు ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పాఠశాలకు రంగులు వేసేందుకు అవసరమైతే తన సొంత నిధులు వెచ్చిస్తానని ఎమ్మెల్యే ప్రకటిం చారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే వెంకట్రావ్, మొక్కలు నాటి పచ్చదనం పెంపొందిస్తూ, పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి నాయకులు గొడ్డళ్ల చిన్న రామారావు, కొల్లా ఆనంద్ కుమార్, సర్నాల బాలాజీ, గండికోట సీతయ్య సాంబూ, బిజెపి నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలి

- సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్

విజయవాడ, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్)

మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుం దన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమౌతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగిం చాలన్నారు. వినియో గంలో లేని పాత కంప్యూ టర్లు, ప్రింటర్లు వంటి ఈ-వేస్ట్ ను శాస్త్రీయ పద్ధతిలో తొలగిం చాలన్నా రు. ప్రతి ఒక్కరూ ఎవరి స్థాయిలో వారు ఆలోచన చేసి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర వైపు పయనించాలని సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలియజేశారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజూ కొంత సమయం కేటాయిస్తానని.. మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ వైపుగా తీర్చిదిద్దేలా నా వంతు కృషి చేస్తానని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత కార్యక్రమం లో అదనపు సంచాలకలు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, చీఫ్ ఇన్ ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్లు బి. పూర్ణచం ద్రరావు, డీ. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్వీ మోహనరావు, వీరభద్రరావు, తిరుపాల్, డిప్యూటీ ఇన్ పర్మేషన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఏఏవో నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో సిసిఐకి సహకారం

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లలో సీసీఐకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో సీసీఐ కొత్తగా తెచ్చిన నిబంధనలతో జిన్నర్లు ముందుకు రాని సమయంలో పలు దఫాలు చర్చలు జరిపి కొనుగోళ్లలో ప్రతిష్టంభన తొలగించి, ప్రక్రియ వేగవంతము చేసింది రాష్ట్ర ప్రభుత్వమే అన్నారు. పత్తి రైతులకు మద్దతు ధర విషయములో సీసీఐతో చర్చలు, కపాస్ కిసాన్ అప్లికేషన్ పై అవగాహన, జిల్లాల వారీ అధికారుల నియమాకం, రైతునేస్తం ద్వారా నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ల ద్వారా సేకరణ కేంద్రాలను నోటిఫై చేయించడం వంటి వాటిని తాము నిర్వహించామని తెలిపారు. కేంద్రం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించడంతో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందా? ఆ మద్దతు ధర రైతులకు దక్కేటందుకు ఏమన్నా చర్యలు తీసుకొంటున్నా? ఆ ధరలకు ఏమన్నా చట్టబద్ధత ఉందా అని నిలదీశారు. సుంకాల మిన హాయింపుతో బహిరంగ మార్కెట్లో ఇప్పటికే పత్తి ధరలు గణనీయంగా పడిపోయాయని చెప్పారు. అధిక వర్షాల వలన, వివిధ తెగుళ్ల వలన రంగు మారిన పత్తిని కఠిన నియమాల కారణంగా సీసీఐ ఆ పత్తిని సేకరించనప్పుడు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. రాష్ట్రం నుండి గత సీజన్‌లో, ఈ సీజన్‌లో మొక్కజొన్న, జొన్న పంటలను మద్దతు ధరకు సేకరించడానికి రాష్ట్రా నికి చేయుత నివ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసామని వెల్లడించారు. అదేవిధంగా మిగతా పంటలపై పరిమితులు ఎత్తివేసే విధంగా పలుమార్లు కేంద్ర మంత్రులను కలుస్తున్నా ఇప్పటికీ ఆ విషయంలో కేంద్రం నుండి స్పష్టత లేదని విమర్శించారు. పత్తి రైతే కాదు, ఏ ఒక్క రైతు కూడా నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వమే ఆర్థిక భారం మోస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని పంటలను కేంద్రం ప్రకటించిన మద్ధతు ధరకు కొనుగోలు చేస్తూ రైతుల ప్రయోజనాలను కాపాడుతున్నామని స్పష్టం చేశారు రైతులు తమ మొబైల్ నంబర్‌ను సులభంగా అప్‌డేట్ చేసుకునేందుకు వ్యవసాయ శాఖ యాప్ లో ప్రత్యేక ఆప్షన్‌ను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు.

బిసి రిజర్వేషన్ బిల్లును అడ్డుకొన్న కేంద్రం

స్వచ్ఛందంగా బంద్ పాటించిన ప్రజలు

పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : వెనుకబడిన తరగతుల వారికి విద్య, ఉద్యో గం, రాజకీయ అధికారం కోసం మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి 42శాతం రిజర్వేషన్ బిల్లులను గవర్నర్ దగ్గరికి పంపితే కేంద్రం అడ్డు కుంటున్నదని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం మహేష్ కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ బిసి జెఎసి పిలుపు మేరకు ప్రజలు శాంతి యుతంగా స్వచ్ఛందంగా బంద్ పాటించారని అన్నారు. ఒక్కబస్సు కూడా డిపోల నుంచి బయటకు

రాలేదని ఆయన తెలిపారు. ఈ బంద్ న్యాయ మైనది యేళ్ల తరబడి చూస్తున్న ఆకాంక్ష నెర వేర్చుకునే సమయం ఆసన్నమైందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ జివో ఇచ్చి ఎన్ని కలకు వెళ్తే న్యాయపరంగా చిక్కులు వస్తున్నాయి న్యాయమైన కోరిక ఉత్పన్నమైన ప్పుడు అధికారంలో ఉన్నా మద్దతు పలకాలని భావించామని, ఇది రాహుల్‌గాంధీ భుజాన వేసుకున్న అంశం సం పూర్ణ మద్దతిస్తూ బంద్‌లో పాల్గొంటు న్నామని తెలిపారు కేంద్రం వద్ద ఇది పెం డింగ్‌లో ఉందని ప్రజలకు తెలుసు ఈ బంద్ వల్ల ప్రధా నికి కనువిప్పు కలు గుతుందని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ నాయకులను కోరు తున్నా, రాజకీ యాలు ఎన్నికల వరకే పార్టీలకు అతీ తంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తో ఉంది. ఇందులో ఎలాంటి అపోహలు లేవు బందు విజయ వంతమైన స్ఫూర్తితో రిజర్వేషన్ సాధించే వరకు మేము పోరాడు తామని ఆయన తెలిపారు.

పప్పుధాన్యాలలో స్వావలంబన

ధన్ ధాన్య కృషి యోజన సకాలంలో అమలు చేయాలి

కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : పప్పు ధాన్యాలలో స్వావలంబన మిషన్, ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకాలను సకాలంలో అమలు చేయాలని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు. రెండు కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సకాలంలో అమలు చేయడం వల్ల రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుం దని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారం శివరాజ్ సింగ్ సీనియర్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా పథకాలను కాలపరిమితి లోగా అమలుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధన్‌ధాన్య కృషి యోజనను త్వరితగతిన అమ లు చేయడానికి త్వరలో 11 మంత్రిత్వ శాఖలకు చెందిన మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి క్లస్టర్ల ఏర్పాటు ద్వారా పప్పుధాన్యా లలో స్వావలంబన మిషన్ అమలు చేయబడుతుందన్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుకు రాష్ట్రాల నుండి మద్దతు కోరుతున్నామని పేరొకన్నారు. ధన్‌ధాన్య కృషి యోజనను అట్టడుగు స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన 11 మంత్రిత్వ శాఖలకు చెందిన 36 ఉప పథకాలను సమగ్రపరచడం ద్వారా దేశవ్యాప్తంగా 100 ఆకాంక్షాత్మక జిల్లాల్లో వ్యవసాయ పురోగతిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ పథకం యొక్క గరిష్ట ప్రయోజనాలు రైతులకు చేరేలా చూసుకోవడానికి నీతి ఆయోగ్ అధికారులతో పాటు, ఈ 11 మంత్రిత్వ శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పప్పుధాన్యాలలో స్వావలంబన మిషన్ విజయవంతంగా అమలయ్యేలా చూసుకోవడానికి దానికి సంబంధించిన రాష్ట్రాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. ధన్‌ధాన్య కృషి యోజన పథకం 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి ప్రారంభమై ఆరు సంవత్సరాల కాలానికి, వార్షికంగా రూ.24,000 కోట్ల వ్యయంతో అమలు చేయబడుతుందని వెల్లడించారు. అదేవిధంగా పప్పుధాన్యాలలో స్వావలంబన మిషన్‌కు సంబంధించి ఆరు సంవత్సరాల కాలంలో రూ.11,440 కోట్ల వ్యయంతో అమలు చేయబడుతుందన్నారు. 2030-31 నాటికి పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని 275 లక్షల హెక్టార్ల నుండి 310 లక్షల హెక్టార్లకు, ఉత్పత్తిని 242 లక్షల టన్నుల నుండి 350 లక్షల టన్నులకు, ఉత్పాదకతను హెక్టారుకు 1,130 కిలోలకు పెంచడం ఈ మిషన్ లక్ష్యమని తెలిపారు.

కంటిచూపు పూర్తి చికిత్స చేయిస్తా

మొగులయ్యకు మాజీమంత్రి కెటిఆర్ అండ

జర్నలిస్ట్ ఫైల్ ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 19 : ఇంటిస్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీ ఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సంద ర్భంగా మొగులయ్య తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కెటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీ ఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటా యించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవు తున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూల గొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభు త్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీ ఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసు కెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరక లేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్‌చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్క రించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీమంత్రి కేటీఆర్ కోరారు.

డిజైన్ల లోపంతో అన్నారంలో ఇసుక మేట

క్రెస్ట్‌లపైనే మూడు లక్షల క్యూబిక్‌మీటర్ల ఇసుక

హైదరాబాద్,అక్టోబరు 19(జర్నలిస్ట్ ఫైల్) : కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన అన్నారం బ్యారేజి డిజైన్ లోపాల కారణంగా ఇసుక మేటలు వేస్తు ప్రాజెక్టు అస్థిత్వంకు దిగువ ప్రాంతాల భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. అన్నారం బ్యారేజిలో నీటిని నిల్వచేయడానికి గేట్లు కిందికి దించాల్సి వస్తే ఇసుకపైనే దించాల్సి వస్తుంది. బ్యారేజి గేట్లు ఎత్తడం దించడం వంటి ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ చేయడం ఇసుక మేటలువేయడం తప్పనిసరి తద్దినంవలే ప్రధాన సమస్యగా మారే అవకాశం ఉంది. మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడం అన్నారం బ్యారేజికి బుంగలు పడటంతో ఈ బ్యారేజిలను ప్రస్తుతం నీటిని నిల్వ చేయకుండా ఎన్‌డిఎస్‌ఏ సూచనలమేరకు తెల్లఏనుగు వలె మేపుతూ నిర్థకంగా వదిలేశారు. అన్నారం బ్యారేజి వద్ద గోదావరి నది మద్రాస్ సీ లెవల్‌కు ఒకవైపు 103 నుంచి 104 మీటర్ల ఎత్తులో ఉంటే ఇంకోవైపు 111 నుంచి 112 మీటర్ల ఎత్తువరకు ఉంటుంది. దీనిని 106మీటర్ల ఎత్తువరకు సరిచేసి క్రెస్టను నిర్మించి గేట్లు బిగించారు. ఎంత కృత్రిమంగా సరిచేసినా వరద వచ్చినప్పుడు నది తన సహజ స్థితికి అక్కడి భూభౌతిక రీతిని మార్చుతోంది. దీనితో ఇసుక క్రెస్టపై పెద్ద ఎత్తున పేరుకు పోతోంది. వానాకాలం ప్రతి సారీ వరద వచ్చినప్పుడు ఇసుక గేట్లు ఎత్తినప్పుడు ఇసుక సమస్య పరిష్కరించి గేట్లు దించాల్సి వస్తుందేమోఅనే అభిప్రాయం నీటి పారుదలశాఖ సాంకేతిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సెప్టెంబర్ గోదావరిలో వచ్చిన వరదల కారణంగా నది గర్భంలోనే కాకుండా బ్యారేజి నిర్మాణలపై కూడా రెండుమీటర్ల వరకు ఇసుక కుప్పలు పేరుకుపోయాయి.క్రెస్టపై సుమారు మూడున్నర లక్షల క్యూబిక్ మీర్టమేరకు ఉంటుందని గనులు భూగర్భశాఖ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ సూచనలకు అనుగుణంగా భూభౌతిక పరిస్థితి ప్రాజెక్టు పునాదులు ఇతర నిర్మాణల పై పరీక్షలు చేయడానికి వీలుగా అన్నారం బ్యారేజీ ఎగువన, దిగువన ఇసుకను తొలగించాల్సి ఉంది.కాళేశ్వరం రామగుండం సర్కిల్ ఎస్ఇ బ్యారేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పనిని ఇసుక కాంట్రాక్టు తీసుకొన్న సంస్థలతోనే చేయించాల్సి ఉంటుంది. టిజిఎం డిసికి సౌజన్యంతో ఇసుక తొలగించే పనిని చేపట్టాలని ఆదేశాలు కూడా క్షేత్రస్థాయికి వెళ్లాయి. ఏదిఏమైన అన్నారం బ్యారేజి డిజైన్‌లోపాలు ఇసుక మేటవేయడానికి ప్రతి సంవత్సరం అవకాశం ఉందని తెలుస్తోంది.

కొత్తగా రెండు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు మంజూరు

ధర్మపురి, గంగాధర మండలాల్లో ఏర్పాటు: సర్కారు ఉత్తర్వులు

హైదరాబాద్, అక్టోబరు 19(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో రెండు కొత్త ప్రభుత్వ డిగ్రీలు ఏర్పాటు కానున్నాయి. జగిత్యాల జిల్లాలో ఒక కాలేజీని, కరీంనగర్ జిల్లాలో ఒక డిగ్రీ కాలేజీని కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల జిల్లా ధర్మపురిలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తూ జీవో ఎంఎస్ నంబర్ 38ని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలంలో కొత్తగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తూ జీవో ఎంఎస్ నంబర్ 39ని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు.

ధన్వాడ డిగ్రీ కాలేజీ నిర్మాణానికి రూ. 6.10 కోట్లు

నారాయణపేట్ జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం కోసం రూ. 6.10 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ధన్వాడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణం కోసం రూ. 6.10 కోట్లకి పరిపాలన అనుమతులు ఇస్తూ జీవో ఆర్‌టీ నంబర్ 153ని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలకు పరిష్కారం

మంత్రి సీతక్క హామీ

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : ప్రజా భవన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశమ య్యారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరిస్తూ, సానుకూలంగా స్పందిస్తున్న మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించారు.ఈ సంద ర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ, తమకు రూ.104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం, డిప్యూటేషన్‌లకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి ఎం. శశిధర్, రాష్ట్ర నాయకులు ఎం. హరికృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సాపాటి పాండు తదితరులు మంత్రి సీతక్కను కలసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ కాలం గణన, ప్రొబేషన్ డిక్లరేషన్, ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి ఓపిఎస్‌లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ, స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 98 మంది అభ్యర్థులను విధుల్లోకి తీసుకోవడం, టిఆర్ఎస్ హయంలో 16 రోజుల సమ్మె కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించడం, మెడికల్ బిల్లుల క్లియరెన్స్, స్పౌస్, మ్యూచువల్ ట్రాన్స్ఫర్లకు అనుమతి, ఎక్స్ సర్వీస్ మెన్ పే ఫిక్సేషన్ వంటి అంశాలను వివరించారు. పంచా యతీ కార్యదర్శుల వినతి పట్ల సానుకూలంగా మంత్రి స్పందించారు. కార్యదర్శులు సమస్యలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజనకు సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖ స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలపై వెంటనే ఫైలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శుల సమస్యలన్నింటికీ న్యాయమైన పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కకు పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి సీతక్కతో పంచాయతీ కారోబార్ల ఉద్యోగుల సంఘం భేటీ

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖలో పనిచేస్తున్న గ్రామ పంచాయతి ఉద్యోగులు (కారోబార్ల) సంఘం ప్రజా భవన్‌లో పంచాయతీరాజ్ గ్రామీణ అభి వృద్ధి మహిళా శాఖ మంత్రి సీతక్కతో శనివారం బేటి అయ్యారు. గత 35 సంవత్స రాలుగా గ్రామపంచాయతిలో కారోబార్లుగా పనిచేస్తున్న తమకు 51 జీఓను మినహాయించి, బిల్ కలెక్టర్లు గా ప్రమోషన్ ఇచ్చి పే స్కేల్ వర్తింపచేయాలని మంత్రికి వినతి పత్రం సమ ర్పించారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క 51జిఒ బిల్ కలెక్టర్ ప్రమోషన్‌కు సంబం ధించిన ఫైల్‌ను సిద్ధం చేయాలని అధికా రులను ఆదే శించారు. పే స్కేల్‌పై చర్చించి నిర్ణయం తీసుకుం టామని హామీ ఇచ్చారు. కార్యక్రమములో గ్రామ పం చాయతీ కారోబార్స్ రాష్ట్ర నాయకులు మామి దాల నర్సింహులు, శ్రీనివాసచారి, రవి యాద వ్, నాగరాజు, శ్రీధర్‌యాదవ్, వెంకటేష్, సురేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి నిబంధనల ఉల్లంఘన

తక్కువ గ్రేడ్ బొగ్గును పంపుతుందన్న టిజి జెన్కో

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు ఎదుర్కొంటున్న బహుళ సమస్యలకు మరో ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ సింగరేణిని దోషిగా తేల్చింది. బొగ్గు సరఫరా ఒప్పందాన్ని సింగరేణి ఉల్లంఘిస్తోందని తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజి జెన్కో) ఆరోపించింది. తాము చేసుకున్న ఒప్పందంలో అంగీకరించిన గ్రేడ్ కంటే క్వాలిటీ తక్కువ ఉన్న బొగ్గును తమ థర్మల్ స్టేషన్లకు సరఫరా చేస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సింగరేణి యాజమాన్యానికి జెన్కో లేఖ రాసింది. తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొ రేషన్ లిమిటెడ్‌కు సరఫరా చేయ బడుతున్న అధిక బూడిద కంటెంట్ యొక్క అదనపు భారంతో పాటు, తక్కువ కేలరీల విలువ కలిగిన బొగ్గు సరఫరా చేయడంతో సమస్య తీవ్రత ఎంతగా ఉందనేది అర్థమవుతోందని తెలిపింది.

రిజర్వేషన్లు అడ్డుకునే వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం

బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్ అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : సంపూర్ణ రాష్ట్ర బంద్ స్ఫూర్తితో బీసీల పోరాటాలు తీవ్రతరం చేస్తామని బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ రేజర్వేషన్ల అడ్డుకునే వారి గుండెల్లో రైళ్ల పరిగెత్తిస్తా మన్నా రు. శనివారం బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ కృష్ణలతో కలిసి బీసీ బంద్‌లో భాగంగా బర్కత్‌పుర ఆర్టీసి డిపో ఎదుట ఆయన బైఠాయించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధించేవరకు పోరాటాలను ఆపేది లేదని, రానున్నరోజుల్లో బీసీల పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. రాజ్యాధికారంలో బీసీలకు భాగస్వామ్యం కల్పించేలా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా అమలు చేసి బీసీ సమాజానికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలనీ అన్నారు. జీవోల పేరిట కాలయాపన చేస్తే సహించేదిలేదని, రాజ్యాంగబద్ధ అమలుకు వెంటనే ప్రయత్నాలు చేయాలనీ కోరారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 9పై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో న్యాయపరమైన సవాళ్లు ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయ పరంగా గట్టి ప్రయత్నాలు చేయాలనీ, బీసీ రేజర్వేషన్లు అడ్డుకునే వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తామని హెచ్చరించారు. బీసీ రేజర్వేషన్లు సాధించే వరకు తమ ఉద్యమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లా డుతూ 42 బీసీ రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ ఇచ్చిందని, దానిని అమలు చేయాల్సి న బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. బీసీలను మోసం చేస్తే ఉరుకునేదిలేదని తాటతీస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బీసీ సంక్షేమ సం ఘం నేతలు ఆలంపల్లి రామకోటి, గవ్వల భారత్, నందగోపాల్, రాజేందర్, ఉదయ్ నేత, నిఖిల్, రామ్మూర్తి, మనికంఠ, శ్రావణి, దాసుసురేష్ బీజేపీ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, వినయ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : దీపావళి పండుగలో టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. దీపావళి పండుగను అత్యంత సురక్షి తంగా జరుపుకో వాలని, మానవ శరీరంలో కళ్లు అత్యంత ముఖ్యమైనవని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టపాసులు కాల్చేటప్పుడు కంటిలో ఏదైనా పడితే శుభ్రమైన నీరు, సెలైన్ ద్రావణంతో శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు. వీలైనంత వరకు శుభ్రంగా, పొడిగా ఉండే వస్త్రం కంటిపై కప్పాలని, గాయం పెద్దది కాకుండా ఉండాలంటే కంటిని మూసి ఉంచాలంటున్నారు. గాయపడిన వ్యక్తిని వెంటనే కంటి వైద్యుడు దగ్గరకు తీసుకు వెళ్లడం మంచిదన్నారు. ఈ క్రమంలో వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. గాయపడిన కంటిపై ఒత్తిడి పెట్టకూడదన్నారు. ఎందుకంటే, ఇది గాయాన్ని మరింత తీవ్రతరం చేయవచ్చన్నారు. గాయపడిన కంటిని తడవడం, మర్దన చేయడం వద్దన్నారు. ఇంట్లో తయారు చేసిన ఔషధాలు ఉపయోగించడం ప్రమాదకర మని, అయింట్‌మెంట్స్, క్రీములు వాడకూడ దన్నారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో కంటిలో ఏదైనా పడితే దానిని స్వయంగా తీయడానికి ప్రయత్నం చేయవద్దని, గాయం చిన్నగా అనిపించినా వైద్య సహాయాన్ని ఆలస్యం చేయకుండా.. వెంటనే చికిత్స పొందడం ముఖ్యమన్నారు. తీవ్రమైన నొప్పి, దృష్టిలో మార్పు, అధిక రక్తస్రావం వంటి లక్షణా లు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలన్నారు.పిల్లలను.. గ్యాస్ సిలిండర్లు, నూనె పదార్థాలకు దూరంగా ఉంచడం మంచిదన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పు డు పెద్దలు పర్యవేక్షి ంచడం తప్పని సరి అన్నారు. ఒక్కసారి ఒక్కరే టపాసులు కాల్చాలన్నారు. మిగిలినవారు సురక్షి తమైన దూరం నుంచి చూడా ల న్నా రు. కాల్చడానికి ఎత్తైన, ఖాళీ ప్రదేశాలను ఎంచుకోవాలన్నారు. టపాసులు వెలిగించడానికి పొడవైన అగరబత్తులు ఉపయోగించాలన్నారు. దగ్గరలో రెండు బకెట్ల నీరు ఉంచుకోవడం శ్రేయస్కరమన్నారు. టపాసులు కాల్చే సమయంలో కాటన్ వస్త్రాలు ధరించాలని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, కల్లం అంజి రెడ్డి క్యాంపస్ (హైదరాబాద్) ఎమర్జెన్సీ సర్వీసెస్ ఇన్చార్జ్ డాక్టర్ నవ్య చెరుకూరి తెలిపారు. కాలిన ప్రదేశంలో క్రీములు, ఆయింట్‌మెంట్లు, నూనెలు రాయకూడదని సూచిస్తున్నారు.

బిసి రిజర్వేషన్లపై అన్యాయం చేస్తోన్న కాంగ్రెస్

బిజెపి అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్

హైదరాబాద్, అక్టోబరు 19 (జర్నలిస్ట్ ఫైల్) : కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని 6 గ్యారం టీలు, 420 హామీలలాగే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కూడా అన్యా యం చేస్తోందని బిజెపి అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి బిసిలకు వ్యతి రేకమని, షెడ్యూల్-9లో పెట్టడం లేదంటూ అనేక తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టిందన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో లా స్టూడెం ట్‌కు ఉన్న అవగాహన కూడా కాంగ్రెస్ పెద్దలకు, సిఎం రేవంత్ రెడ్డి సలహా దారు లకు, ఆ పార్టీ లాయర్లకు లేదన్నారు. చెల్లదని తెలిసి నంబర్-9 పేరుతో జిఓ ఇచ్చారన్నారు. ఆ జిఓపై కోర్టు స్టే ఇస్తుందని తెలిసి కూడా గంటకు లక్షల్లో ఫీజులు తీసుకునే లాయర్లను పెట్టుకున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవ డంతో తెలంగాణకు కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సి న సుమారు 4 వేల కోట్లు రాలేదన్నారు. గత 18 నెలలుగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడ టానికి కారణం కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపిని దోషిగా చూపించాలనే కాంగ్రెస్ దురాలోచనను, కుట్రను ప్రజలు గమనిస్తున్నారని, రాహుల్‌గాంధీకి ఎంతమంది అడ్వైజర్లు ఉన్నా, వారి మాట వినరని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు. బిసిలను మోసం చేస్తూ, వారి మనోభా వాలను తుంగలో తొక్కుతుందని, 1990 నుండి వివిధ సందర్భాల్లో రిజర్వేషన్లు 50శాతం మించకూ డదని సుప్రీంకోర్టు 8 సార్లు తీర్పు ఇచ్చిందని తెలు సునన్నారు. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుందని కూడా తెలుసునని, ఈ విషయం తెలిసీ కూడా కాంగ్రెస్ పార్టీ గత 20 నెలలుగా మోసం చేస్తూనే ఉందన్నారు. బడ్జెట్‌లో ప్రతి యేడాది బిసిలకు రూ.20 వేల కోట్ల బడ్జెట్ పెడతామని కాంగ్రెస్ చెప్పింది, కానీ ఆ కేటాయింపులు చేయ లేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పనులు ఒక్కొక్క టిగా బయటకొస్తు న్నాయి. ఇప్ప టికే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఇటీవల ఓటరు కార్డులను పంపిణీ చేసి ప్రలోభపెట్టగా, తాజాగా మరో బాగోతం బయట పడిందని, ఒకే ఇంట్లో 43 ఓట్లను నమోదు చేయించడం వెలుగులోకి వచ్చిందన్నారు.

శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్

మీరు రగిలించిన నిప్పు.. మీ ఇంటినే కాలుస్తోంది!

పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్ర విమర్శలు

కాబూల్, అక్టోబరు 19 : పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్ మధ్య ఘర్షణలు మళ్లీ భగ్గుమన్నాయి. అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లుసహా పలువురు మృతి చెందారు. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీంమునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ ఎగదోస్తున్న ఉగ్రవాదం అనే మంట.. ఆయన ఇంటినే (పాక్‌ను ఉద్దేశిస్తూ) కాల్చేస్తోందని వ్యాఖ్యానించారు. తాజా దాడులపై అఫ్ఘాన్ మాజీ ఎంపి మరియం సొలైమాంఖిల్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాక్‌ది పిరికిచర్య అంటూ దాడులను తీవ్రంగా ఖండించారు. భారత్, అఫ్ఘాన్‌లపై పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, దాని సైన్యం దశాబ్దాలుగా ఇదే హింసకు పాల్పడుతోందన్నారు. వాళ్లు చేసే దాడుల్లో యువ క్రికెటర్లు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకరమన్నారు. ఈ క్రమంలోనే ఆమె పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఉగ్రవాదుల్ని పెంచి, వారిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. 'మీరు ఎగదోసిన మంటే..

మీ సొంత ఇంటిని కాల్చేస్తోందని గుర్తు పెట్టుకోండి' అని వ్యాఖ్యానించారు. ఇక, అఫ్ఘాన్‌కు భారత్ మద్దతును ఆమె ప్రశంసించారు. ఇటీవల అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి ఆమీర్ ముత్తాఖీ ఇక్కడ పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌కు అఫ్ఘాన్ దగ్గరవ్వడాన్ని పాక్ సహించలేకపోతుందని విమర్శించారు. మా ఇరుదేశాల మధ్య శాంతిని చూడలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా భారత్-అఫ్ఘాన్ మధ్య బలమైన సహకారం ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) ప్రకటించింది. 48 గంటపల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే ఈ దాడులు జరగడం గమనార్హం.

అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులు

- ముగ్గురు క్రికెటర్లతో సహా 8 మంది మృతి - మరో ఏడుగురికి గాయాలు - పిరికిపంద చర్యగా అభివర్ణించిన అఫ్ఘాన్ - భారత్ సహా ప్రపంచ దేశాలు ఖండన - దాడులు మా పనే: పాక్ అంగీకారం - తీరుమారని పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ - భారత్‌పై మళ్లీ అణు బెదిరింపులు



న్యూఢిల్లీ, అక్టోబరు 19 : కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్, అఫ్ఘన్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. ఈస్టర్న్ పాక్టికా ప్రావిన్స్‌పై శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు అఫ్ఘన్ క్రికెటర్లు ఉన్నారు. ఆ ముగ్గురిని కబీర్, సిగ్బతుల్లా, హరూన్‌లుగా గుర్తించినట్లు అఫ్ఘన్ క్రికెట్ బోర్డు తెలిపింది. పాక్ సరిహద్దులోని తూర్పు పాక్టికా ప్రావిన్స్‌లోని షరానా నుంచి ఉర్గున్‌కు తిరిగొచ్చి సమావేశమై ఉండగా దాడి జరిగిందని అఫ్ఘన్ అధికార వర్గాలు వెల్లడించాయి. పాక్ దాడిని పిరికిపంద చర్యగా తాలిబన్ ప్రభుత్వం అభివర్ణించింది. భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. ఈ దాడికి నిరసనగా, పాకిస్థాన్‌తో జరగాల్సిన త్రైపాక్షి క టీ20 సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్లు అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు(ఎసిబి) ప్రకటించింది. అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సిన ఈ ట్రైసిరీస్ అనిశ్చితిలో పడింది. అయితే, అఫ్ఘన్ సరిహద్దుల్లోని టీటీపీ అనుబంధ సంస్థ అయిన హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని కచ్చితత్వంతో కూడిన వైమానిక దాడులు చేశామని పాక్ అంగీకరించింది. ఈ ఘటనపై అఫ్గన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పాకిస్తాన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాక్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన పేర్కొన్నారు. పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషమని, పాకిస్థాన్ చట్టవిరుద్ధమైన చర్యలతో మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిందంటూ ఫైర్ అయ్యాడు. ఈ మానవ హక్కుల ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని రషీద్ ఖాన్ డిమాండ్ చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో తోక ముడిచిన పాక్ ఇప్పటికీ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తాజాగా మరోసారి భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు. కాకుల్‌లోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. అణ్వాయుధ ప్రపంచంలో పోరాటాలకు తావులేదని అంటూనే భారత్‌పై విషం కక్కారు. భారత్ నుంచి రెచ్చగొట్టే చర్యలు చిన్నగా ఉన్నా పాకిస్తాన్ ఊహించని విధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఇస్తుందని అన్నారు. పాక్ తన శక్తి సామర్థ్యాలను పెంచుకుంటోందని, భారత భౌగోళిక భద్రతను దెబ్బతీయగలమని అన్నారు. యుద్ధం తర్వాత పరిణామాలకు భారత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. భారత్ ఏదైనా రెచ్చగొట్టే చర్యకు పాల్పడితే తమ నుంచి నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. పాక్‌లో ఉంటున్న అఫ్ఘనిస్తానీలు వెంటనే దేశాన్ని వీడాలని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. పాక్ భూభాగం, ఇక్కడి వనరులు 250 మిలియన్‌ల మంది పాక్ పౌరులకేనని స్పష్టం చేశారు. ఆత్మగౌరవం ఉన్న ఏ దేశం విదేశీ భూమి, వనరులపై ఆధారపడదని అన్నారు. అఫ్ఘనిస్తానీల కోసం కాబుల్‌లో ఇస్లామిక్ ప్రభుత్వం ఒకటి ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఇప్పుడు పాకిస్తాన్- అఫ్ఘనిస్తాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో లంచ్ సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. పాక్ దాడి చేసిందో లేదా అఫ్ఘాన్ నుంచి దాడి జరుగుతుందో నాకు అర్థమైంది. నేను గానీ దానిని పరిష్కరించాల్సి వస్తే, దాన్ని పరిష్కరించడం నాకు సులభం అని వ్యాఖ్యానించారు.

ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా?

వాషింగ్టన్, అక్టోబరు 19 : అమెరికా రాష్ట్రం అలాస్కాలో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంతో పుతిన్‌తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించి ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ సమావేశం వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) జారీ చేసిన వారెంట్ కింద పుతిన్‌ను అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి. ఐసిసికి ప్రత్యేకంగా పోలీసు దళం అంటూ ఏదీ లేకపోవడంతో సొంతంగా అరెస్టులు చేయలేదు. అరెస్టు వారెంటును అమలు చేయడానికి సభ్య దేశాలపై అధారపడుతుంది. దీని ప్రకారం.. రష్యా అధ్యక్షుడి విమానం తమ గగనతలంలోకి ప్రవేశించగానే హంగరీ, దాని పొరుగు దేశాలు సెర్బియా, రొమేనియా ఆయనను అరెస్టు చేసేందుకు వీలుంటుంది. దీనికి సంబంధించి జర్మనీ నుంచి హంగరీకి రిక్వెస్ట్ కూడా వచ్చింది. ఐసిసిలో హంగరీ సభ్యదేశమే అయినప్పటికీ.. ఆ సభ్యత్వాన్ని వదులుకోవాలని ప్రధాని విక్టర్ ఒర్బన్ నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్‌లోనే దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. అయినాసరే, అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఒర్బన్ చిరకాల మిత్రుడు. అదే సమయంలో రష్యాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ రక్షణకు హంగరీ హామీ ఇస్తోంది.

ప్రశాంత్‌కిశోర్‌కు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ప్రశంసలు!

పాట్నా, అక్టోబరు 19 : బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో జన్ సూరజ్ పార్టీ అధినేత, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌పై రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ చేపట్టిన ఉద్యమం రాష్ట్ర రాజకీయాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని, ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ కచ్చితంగా కొన్ని స్థానాలను గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. హరివంశ్ మాట్లాడుతూ, ప్రధాన రాజకీయ పక్షాలు పట్టించుకోవడం మానేసిన కీలకమైన ప్రజా సమస్యలను ప్రశాంత్ కిశోర్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. అయితే, ఈ సమస్యలకు పరిష్కారం దొరకడానికి చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. పీకే లేవనెత్తుతున్న అంశాలను ప్రస్తుతం ఇతర పార్టీలు కూడా ప్రస్తావిస్తున్నప్పటికీ, వాటికి తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ రాజకీయ విధానాన్ని ఆయన ప్రముఖ సోషలిస్టు నేతలు జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియాలతో పోల్చారు. 1967 నాటికి ఆ నేతలు లేవనెత్తిన ప్రజా సమస్యలు రాజకీయాలను ఎలా ప్రభావితం చేశాయో గుర్తుచేశారు. అదేవిధంగా, ప్రశాంత్ కిశోర్ ప్రస్తావిస్తున్న అంశాలు కూడా భవిష్యత్తులో బీహార్ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయని ఆయన అంచనా వేశారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు.

రిజర్వుబ్యాంకు బంగారం నిల్వలు రూ.9 లక్షలకోట్లు!

న్యూఢిల్లీ,అక్టోబరు 19 : భారత రిజర్వ్ బ్యాంక్ పెద్ద ఎత్తున బంగారం కొనుగోళ్లు జరుపుతోంది. ఇప్పుడు చరిత్రలో తొలిసారి భారత్‌లో బంగారం నిల్వలు 100 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించాయి. చరిత్రలో ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఈ మేరకు ఆర్బీఐ ఇటీవల విదేశీ మారకపు నిల్వలకు సంబంధించిన డేటా విడుదల చేసింది. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతుండటం వల్ల కూడా ఆర్బీఐ గోల్డ్ కొనుగోలు చేస్తోంది. మొత్తం భారత్‌లో బంగారం నిల్వలు ఇటీవల వారం వ్యవధిలోనే 3.595 బిలియన్ డాలర్లు పెరిగి విలువ అక్టోబర్ 10 నాటికి 102.365 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఏకంగా రూ. 9 లక్షల కోట్లకుపైనే ఉంటుంది. అయితే ఇక్కడ బంగారం నిల్వలు పెరిగినా ఓవరాల్‌గా విదేశీ మారకం నిల్వలు మాత్రం తగ్గాయి. ఇది 2.18 బిలియన్ డాలర్లకుపైగా తగ్గి 697.784 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొత్తం ఫారెన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్‌ల్లో బంగారం నిల్వలు 14.7 శాతానికి చేరగా 1996-97 తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. గత దశాబ్ద కాలంలో భారత్.. బంగారం నిల్వల్ని వేగంగా పెంచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో విదేశీ మారకంలో అప్పుడు 7 శాతంగా ఉండగా ఇప్పుడు రెట్టింపు చేస్కొని ఏకంగా 15 శాతానికి పెంచుకోవడం విశేషం. ఇది కేంద్ర బ్యాంక్ బంగారం కొనుగోలు చేయడాన్ని ధరల పెరుగుదలను ప్రతిబింబిస్తుందని చెప్పొచ్చు. ఏదేమైనా గతేడాది కంటే ఈ సంవత్సరం.. ఆర్బీఐ బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేయలేదు.

ప్రపంచ మార్కెట్లను శాసించే సత్తా భారత్‌కే

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, అక్టోబరు 19 : భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన వరల్డ్ సమ్మిట్‌లో ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజినీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్లం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి.

27 నెలలుగా జీతాలే లేవు..

పంచాయితీ ఆఫీసు ముందే వాటర్ మ్యాన్ ఆత్మహత్య!

కాలాబురాగి, అక్టోబరు 19 : 27 నెలలుగా జీతం రావడం లేదన్న మనస్తాపం ఒపక్క.. అధికారుల వేధింపులు మరోపక్క. తాళలేక ఓ వాటర్ మ్యాన్ తాను పనిచేస్తున్న పంచాయతీ కార్యాలయం ముందే ఆత్మహత్య చేసుకున్నాడు. కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. హుంగనూరు గ్రామ పంచాయతీలో 2016 నుంచి వాటర్ మ్యాన్‌గా పనిచేస్తున్న చికూస నాయక అనే వ్యక్తి, తనకు రావాల్సిన జీతాల కోసం ఏళ్లుగా పోరాడుతున్నాడు. తన ఆవేదనను వివరిస్తూ రాసిన సూసైడ్ నోట్‌లో పలు కీలక విషయాలను వెల్లడించాడు. నాకు 27 నెలలుగా జీతం రాలేదు. ఈ విషయంపై పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ), గ్రామ పంచాయతీ అధ్యక్షురాలికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. చివరికి జిల్లా పంచాయతీ సీఈఓను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేగాక పీడీఓ రామే గౌడ, పంచాయతీ అధ్యక్షురాలి భర్త మోహన్ కుమార్ తనను మానసికంగా తీవ్రంగా వేధించారని చికూస నాయక ఆరోపించాడు. సెలవు అడిగితే నా స్థానంలో వేరే వ్యక్తిని చూసుకుని వెళ్లమనేవారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆఫీసులోనే ఉండమని బలవంతం చేసేవారు. వారి వేధింపుల వల్లే నేను చనిపోతున్నాను. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూసైడ్ నోట్‌లో కోరాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సూసైడ్ నోట్ ఆధారంగా పీడీఓ, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు, ఆమె భర్తపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే జిల్లా పంచాయతీ సీఈఓ స్పందించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీడీఓ రామే గౌడను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దురదృష్టకర సంఘటనపై కర్ణాటక బీజేపీ, సిద్ధరామయ్య ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆత్మహత్యల భాగ్యంలో మరో ప్రభుత్వ ఉద్యోగి బలి అయ్యాడు.

స్వదేశీ పరిజ్ఞానంతో శ్వాసకోశ వ్యాధులకు ఔషధం తయారీ

కొత్త యాంటీ బయాటిక్ 'నాఫిథ్రోమైసిన్' అభివృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబరు 19 : వైద్య పరిశోధన రంగంలో భారత్ ఒక కీలక మైలురాయిని అందుకుంది. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'నాఫిథ్రోమైసిన్' అనే కొత్త యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసినట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రకటించారు. మొండిగా మారిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఈ యాంటీబయాటిక్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఒక వైద్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాన్సర్ రోగులు, మధుమేహం అదుపులో లేని వారికి ఈ కొత్త ఔషధం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ ఔషధానికి సంబంధించిన ఆలోచన, అభివృద్ధి, క్లినికల్ ప్రయోగాలు అన్నీ పూర్తిగా భారత్‌లోనే జరగడం ఫార్మా రంగంలో ఆత్మనిర్భరతకు నిదర్శనమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో, హీమోఫిలియా వ్యాధికి జన్యు చికిత్సలో కూడా భారత్ చరిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి వెల్లడించారు. దేశీయంగా నిర్వహించిన తొలి క్లినికల్ ట్రయల్ విజయవంతమైందని, ఈ చికిత్స ద్వారా 60 నుంచి 70 శాతం వరకు వ్యాధిని సరిదిద్దగలిగామని ఆయన చెప్పారు. ప్రయోగాల ఫలితాలను ఖీన్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌ఖీలో ప్రచురించారని, వైద్య పరిశోధనల సత్తాను ప్రపంచానికి చాటిందని అన్నారు.

మొజాంబిక్ తీరంలో పడవ బోల్తా

ముగ్గురు భారతీయులు మృతి



మపుటో, అక్టోబరు 19 : మొజాంబిక్‌లోని బీరా పోర్టు తీరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారతీయులతో ప్రయాణిస్తున్న ఒక బోటు బోల్తా పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఈ దురదృష్టకర సంఘటనను మొజాంబిక్‌లోని భారత హైకమిషన్ అధికారికంగా ధ్రువీకరించింది. అసలేం జరిగిందంటే సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మంది భారతీయులతో ఒక బోటు బయలుదేరింది. బీరా పోర్టు సమీపంలో ఈ సిబ్బంది బదిలీ ప్రక్రియ జరుగుతుండగా, అనుకోని రీతిలో బోటు నీటిలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

ఉక్రెయిన్ అధ్యక్షుడితో అమెరికా అధ్యక్షుడి భేటీ!

అందంగా ఉన్నారంటూ జెలెన్‌స్కీకి ట్రంప్ కితాబు

వాషింగ్టన్, అక్టోబరు 19 : గాజాపై హమాస్ ఇజ్రాయెల్‌లమధ్య ఒప్పందం పూర్తిచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంపై పూర్తిగా దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ భేటీ అయ్యారు. తోమహాక్ క్షిపణులు, ఇతర ఆయుధాల కోసం జెలెన్‌స్కీ అమెరికా చేరుకున్నారు. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. క్యాబినెట్ రూమ్‌లో జరిగిన లంచ్ మీటింగ్‌కి జెలెన్‌స్కీ స్టైలిష్ సూట్ ధరించి వచ్చారు. ఆ సూట్ అధ్యక్షుడి దృష్టిని ఆకర్షించింది. జాకెట్ నిజానికి చాలా స్టైలిష్‌గా ఉంది. ఇందులో మీరు చాలా అందంగా కనిపిస్తున్నారు అంటూ అధ్యక్షుడు కితాబిచ్చారు. అక్కడితో ఆగకుండా అవును, చాలా అందంగా అంటూనే ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

సంక్షిప్తంగా..

విమానం గాలిలో ఉండగా లగేజీలో మంటలు

బీజింగ్, అక్టోబరు 19 : విమానం గాల్లో ఉన్న సమయంలో ఓ ప్రయాణికుడి లగేజీలో మంటలు చెలరేగిన ఘటన చైనాలో చోటుచేసుకుంది. లగేజీలోని బ్యాటరీ పేలడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. విమానంలో పొగ చేరడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎయిర్ చైనా విమానయాన సంస్థకు చెందిన విమానం శనివారం తూర్పు చైనాలోని హాంగ్‌జౌ నుంచి కొరియాలోని సియోల్ సమీపంలోని ఇంచియాన్‌కు బయల్దేరింది.

విమానం గాలిలోకి లేచిన కొంత సేపటికే ఓ ప్రయాణికుడి లగేజీలోని లిథియం బ్యాటరీ పేలడంతో మంటలు అంటుకున్నాయి. మంటలు ఓవర్‌హెడ్ బిన్ నుంచి బయటకు రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి రూ.20 వేలు జరిమానా

న్యూఢిల్లీ, అక్టోబరు 19 : ఐఆర్ఎస్ ఆఫీసర్, మాజీ ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి 20 వేల జరిమానా విధించింది ఢిల్లీ హైకోర్టు. సమీర్ వాంఖడే ప్రమోషన్‌కు చెందిన కేసులో దాఖలు చేసిన పిటీషన్‌లో కొన్ని వాస్తవాలను దాచిపెట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఫైన్ వేసింది. జస్టిస్ నవీన్ చావ్లా, మధు జైన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. అభ్యర్థన దాఖలు చేయడానికి ముందు కేంద్రం అన్ని అంశాలను వాస్తవికంగా చెప్పాలని ధర్మాసనం పేర్కొన్నది. షారూక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను ఓ రేవ్ పార్టీ కేసులో అరెస్టు చేసిన సమయంలో సమీర్ వాంఖడే అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం సమీర్ వాంఖడే ఆర్థిక శాఖకు చెందిన రెవెన్యూ డిపార్టమెంట్‌లో అదనపు కమిషనర్‌గా చేస్తున్నారు. షారూక్ కుమారుడిని అరెస్టు చేసిన సమయంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోలో ముంబై జోనల్ డైరెక్టర్‌గా చేశారు. ఒకవేళ అర్హుడైతే వాంఖడేను జాయింట్ కమిషనర్‌గా ప్రమోట్ చేయాలని కేంద్రానికి క్యాట్ ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29వ తేదీన తన తీర్పులో సమర్థించింది.

శబరిమలై ఆలయ ప్రధాన పూజారిగా ఇడి ప్రసాద్



పతనంతిట్ట, అక్టోబరు 19 : కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ప్రధాన పూజారిగా ఈడీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన స్వగ్రామం త్రిసూరు జిల్లాలోని చాలకుడి. సంప్రదాయ పద్ధతిలో డ్రా విధానంలో మేల్‌సంతిని ఎంపిక చేశారు. ఇవాళ ఉదయం 8 గంటలకు సన్నిధానంలో ప్రధాన పూజారి ఎంపిక ప్రక్రియ జరిగింది. ప్రస్తుతం ఆరేశ్వరం శ్రీ ధర్మ శాస్త ఆలయంలో ప్రసాద్ పూజారిగా చేస్తున్నారు. పాండలం రాచ కుటుంబానికి చెందిన కశ్యప వర్మ ఆధ్వర్యంలో శబరిమల మేల్‌సంతి డ్రా జరిగింది. శబరిమల మేల్‌సంతి ఎంపిక ప్రక్రియను పాండలం రాచ కుటుంబీకుల చిన్నారులతో చేపట్టాలని 2011లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం డ్రా నిర్వహించారు. కశ్యప్ ప్రస్తుతం అయిదో గ్రేడ్ చదువుతున్నాడు. నెదర్లాండ్స్‌లోని అల్మేర్‌లో ఆ పిల్లోడు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.

మంటల్లో చిక్కుకున్న గరీబ్‌రథ్‌కోచ్



ఫతేఘర్‌సాహిబ్, అక్టోబరు 19 : అమృత్‌సర్ సహర్సా గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి హటాత్తుగా మంటలు అలుముకున్నాయి. సమీపంలోని సిర్‌హింద్ రైల్వేస్టేషన్‌కు సమీపంలో ఈ మంటలు ఉన్న బోగీ దగ్ధం అవుతుండటంతో ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రైల్వేబోర్డు వివరాలప్రకారం ఒక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతున్నట్లు రైల్వేబోర్డు ప్రకటన విడుదలచేసింది. ఉదయం 7.30 గంటలకు మంటలు అలుముకున్నాయి. అమృత్‌సర్‌నుంచి వస్తున్న ఈ రైలు సిర్‌హింద్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. జీఆర్‌పి పోలీసులు మాత్రం ఒక ఎసి కోచ్‌నుంచి పొగరావడాన్ని గమనించామని చెప్పారు ప్రయాణీకుడు ఒకరు అలారమ్ చైన్ లాగారు. దీనితో ప్యాసింజర్లు అందరూ సురక్షితంగా కోచ్‌నుంచి బయటపడ్డారు.

ఎస్ఆర్ఎంలో ఆమరావతి సాహిత్య ఉత్సవం

- 22 నుంచి మూడ్రోజుల పాటు నిర్వహణ
- ప్రముఖ కవులు, సాహితీవేత్తలు, విద్యావేత్తలు రాక

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :ఈ నెల 22 నుంచి ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో అమరావతి సాహిత్య ఉత్సవం జరుగనుంది. మూడ్రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో ప్రముఖ కవులు, సాహితీ వేత్తలు, విమర్శకులు, వివిధ రంగాల విద్యావేత్తలు, భాషా ప్రముఖులు పాల్గొంటున్నారు. యూనివర్సిటీలోని భాషా సాహిత్య విభాగం అధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. యూనివర్సిటీ యాజమాన్యం ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసింది. భాషా సాహిత్య రంగాల్లో నిష్ణాతులైన కవులు, సాహితీకారులు, విద్యావేత్తలు, విమర్శకులను ఒకే వేదికపైకి తీసుకు రావడంతో పాటు వివిధ భాషలను ప్రోత్సహించడం ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఆమ్లాన్ బైశ్యా పేర్కొన్నారు. 22వ తేదీన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ ఉత్సవాలను ప్రారంభించనున్నారు. కొత్త నగరం– కొత్త స్వరాలు నినాదంతో జరిగే ఈ ఉత్సవాలలో భాష, సాహిత్యంపై బృంద చర్చలు, ప్రముఖుల అభిప్రాయాలు, సందేశాలు ఉంటాయని వైశ్యా వివరించారు. ప్రముఖ తెలుగు స్త్రీ వాద రచయిత్రి పి లలితకుమారి (ఓల్గా), పద్మశ్రీ గణేష్ ఎన్ దేవి, పి సత్యవతి, రమేష్ కార్తీక్, కడలి సత్యనారాయణ వంటి సాహిత్య రంగ ప్రముఖులు ఉత్సవాలకు హాజరవుతున్నారు. 24వ తేదీన ప్రఖ్యాత కూచిపూడి కళాకారిణి కుమారి కోకా విజయలక్ష్మి బృందం తెలుగు ప్రశస్తి నృత్య రూపకాన్ని ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు.

పాత పెన్షన్ అమలుపై సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హర్షం

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : 2004 సెప్టెంబర్ 1కి ముందు నోటిఫికేషన్ ద్వారా సిపిఎస్ విధానం లోకి వచ్చిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఉద్యోగ సంఘాల్లో హర్షం వ్యక్తమైంది. ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ సతీష్, ప్రధాన కార్యదర్శి సీఎం దాస్ ఒక ప్రకటనలో ఈ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మాత్రమే పాత పెన్షన్ అమలు చేయడం, మిగిలిన సిపిఎస్ ఉద్యోగులకు మాత్రం మొండి చేయి చూపించడం పరిస్థితులను గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం సుమారు 11 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసులు, గ్రూప్ 2, గ్రూప్ 1 అధికారులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి కసరత్తు మొదలుపెట్టడం ప్రత్యేకంగా ప్రాముఖ్యత పొందిందని వారు పేర్కొన్నారు.

అదేవిధంగా, మిగిలిన సిపిఎస్ ఉద్యోగులందరికీ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం సమర్థమైన పరిష్కారం చూపనుందన్న హామీను ఇచ్చిందని తెలిపారు. అలాగే సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన డీఏ బకాయిలను కూడా త్వరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ నిర్ణయం ఉద్యోగుల సంక్షేమానికి మేలుగా ఉంటుంది మరియు సీపీఎస్ ఉద్యోగుల నమ్మకాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. తమ ప్రాతినిధ్యం మేరకు మెమో 57 అమలు చేయాలని పట్టు పట్టి ప్రభుత్వాన్ని ఒప్పించి, అమలు చేయించడంలో ప్రకటించడంలో ప్రముఖమైన పాత్ర వహించిన ఏపీ జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్, సెక్రటరీ జనరల్ ప్రసాద్, జేఏసీ సభ్య సంఘాలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

డీఏ పెంపుపై ఉపాధ్యాయ, ఉద్యోగుల వర్గాల్లో ఆనందం

- నోబుల్ టీచర్స్ అసోసియేషన్

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుకగా ఒక డీఏ విడుదల చేయడం, పాత పెన్షన్ అమలు, చైల్డ్ కేర్ లీవ్, ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులు వంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల సంకేతాలను ఇచ్చారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) నేతలు పేర్కొన్నారు. ఎన్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు ప్రకటించిన ప్రకటనలో "అడిగిన వాటి మాత్రమే కాకుండా అడగని వాటకూ వరాలు అందించే పాడి గేదెలా ఉన్న కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల దార్శనికత చూపుతోంది" అని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే డీఏలను పైన ఇవ్వకపోవడం, రివర్స్ పిఆర్సీ ద్వారా అసహనాన్ని కలిగించడం వంటి పరిస్థితులకు తగిన పరిష్కారం ఈ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు. 2025 నవంబర్ 1 నుంచి జీతంతో 3.64% డీఏ, పిఎఫ్‌లో బకాయిల కల్పన, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు, మహిళా ఉద్యోగులకు 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్ వంటి చర్యలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

అలాగే, టెట్పై సుప్రీంకోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా స్పెషల్ లీవ్ పిటిషన్ వేయటానికి అంగీకారం, మిగిలిన డీఏలు, ఇతర సమస్యలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో సంప్రదింపులు జరుపుతూ రాబోయే కాలంలో పూర్తి పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల వర్గాల్లో సంతోషం నెలకొంది.

ఎన్‌టీఏ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వానికి కొండూరు శ్రీనివాసరాజు (రాష్ట్ర అధ్యక్షుడు), బొనిగల హైమారావు (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) తదితరులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా ప్రపంచ గానం దినోత్సవం

తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) : ప్రపంచ గానం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు గానం ద్వారా సానుకూలత, ఉల్లాసం, మానసిక ఆనందం, ఒత్తిడి తగ్గడం, ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని సంగీత ఉపాధ్యాయులు గౌరావజ్జుల ఆంజనేయ శాస్త్రి తెలిపారు.

ఈ సందర్భంలో విద్యార్థులకు మంచి గానాన్ని నేర్పించడం జరిగింది. విద్యార్థులు శ్రద్ధగా పాటల ద్వారా ప్రాక్టీస్ చేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ మూడవ శనివారాన్ని ప్రపంచ గానం దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

విద్యార్థులు గానం ద్వారా సృజనాత్మకత, సానుకూల భావాలను పెంపొందించగలరని, సంగీతంలో ఆసక్తి పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి స్వయంగా స్పందించడం హర్షణీయం

- ఎపి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా స్పందించడం హర్షణీయమని ఎపి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షులు అంకాల్ కొండయ్య, మోడల్ స్కూల్స్ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి శివ శంకర్ రెడ్డి లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్యోగులతో చర్చల కోసం మంత్రుల బృందాన్ని నియమించడం, తరువాత స్వయంగా తానే వారితో చర్చించి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం రాష్ట్ర ఉద్యోగులకు శుభపరిణామని వారు చెప్పారు.

ఈ సందర్భంగా సీఎం ఒక డీఏ విడుదల చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలియచేశారు. గత ప్రభుత్వ హయాంలో సమస్యలతో వివిధ ఉక్కిరిబిక్కిరి అయిన ఉద్యోగులతో అప్పటి ముఖ్యమంత్రి ఏనాడూ చర్చించకపోగా రివర్స్ పీఆర్సీతో ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించారన్నారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్యోగుల సమస్యలు గుర్తించి వారితో చర్చలు జరిపారని అయితే ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తే ఉద్యోగులు రుణపడి ఉంటారన్నారు. పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలుచేయాలని, 223 జీవో రద్దు చేసి పాఠశాల సహాయకులకు జూనియర్ అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలని, ఎపి మోడల్ స్కూల్ పీజీటీ ఉపాధ్యాయులకు జె యల్ పదోన్నతులు మరియు ఇతర సమస్యల పరిష్కారం, అన్ని రకాల గురుకుల పాఠశాలలను ఒకే కమీషనరేట్ పరిధిలోనికి తీసుకురావాలని, కేజీబీవీ, ఇతర ఒప్పంద అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని, బోధనేతర యాప్ లు రద్దుచేయాలని వారు కోరారు.

కూటమి ప్రభుత్వంలో... ఉద్యోగులకు అనుకూల వాతావరణం

- డీఏ విడుదల, పదోన్నతుల పరిష్కారం, పాత పెన్షన్ స్కీమ్ అమలు హర్షణీయం
- ఉద్యోగుల పట్ల ప్రభుత్వం స్నేహపూర్వక దృక్పథం ప్రదర్శనపై ఏపీ ఎన్జిజిఓ సంఘం ప్రసంశ

గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) : పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలలో ఒక విడతను విడుదల చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించిందని గుంటూరు జిల్లా ఏపీ ఎన్జిజిఓ సంఘం అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి ఆరాధ్య శ్యాంసుందర్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా నిలుస్తోందని వారు కొనియాడారు.

ఏళ్ల తరబడి రోడ్డు రవాణా శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించడం, నూతన పీఆర్సీ అమలుకు కమిషనర్ నియామకానికి చర్యలు ప్రారంభించడం, 2004 నోటిఫికేషన్‌కు ముందు నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్ వర్తింపజేస్తామని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయాలని పేర్కొన్నారు.

అలాగే ఉద్యోగ సంఘ భవనాలకు ఆస్తిపన్ను పూర్తిగా (బకాయిలతో సహా) రద్దు చేయడం, చైల్డ్ కేర్ లీవ్‌ను పదవీ విరమణ వరకు వినియోగించే అవకాశం కల్పించడం వంటి నిర్ణయాలు ఉద్యోగ సంక్షేమానికి దోహదపడతాయని తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రూ.25 వేల కోట్లలో ఈ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.10 వేల కోట్ల రూపాయలు చెల్లించడం శుభపరిణామమన్నారు.

ఎర్న్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లులు కూడా కాలక్రమేణా చెల్లిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం ఉద్యోగులకు ఊరట కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలుసుకోవడం కూడా కష్టంగా ఉండేదని, ఇకపై ముఖ్యమంత్రి స్వయంగా ఉద్యోగ సంఘాలను చర్చలకు ఆహ్వానించడం ఉద్యోగులకు గౌరవాన్ని చాటుతోందని తెలిపారు.

ఈ ప్రయోజనాలు సాధించడానికి ఏపీ ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ మరియు కార్యవర్గ సభ్యులు ప్రభుత్వంతో అనేక దఫాలుగా చర్చలు జరిపిన ఫలితమిదని వెల్లడించారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు సూరేపల్లి రాజశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శులు కృష్ణ కిషోర్, కూరాకుల శ్రీనివాసరావు, సయ్యద్ జానీబాషా, కార్యనిర్వాహక కార్యదర్శి సుకుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు సూరి, కళ్యాణ్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు శ్రీవాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం రెవిన్యూభవన్‌లో జరిగిన రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ %ఉ% కాంట్రాక్టు డ్రైవర్ల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. నాగరాజు అధ్యక్షత వహించారు.

బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "మెప్మా, సెర్ప్ ఉద్యోగుల తరహాలోనే లక్షలాది మందికి పైగా ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రభుత్వం హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలు వీరందరికీ అందేలా చూడాలి" అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.

మరొక ముఖ్య అతిథి, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్టు డ్రైవర్లకు జీతభత్యాలు పెంచాలని, ఆరోగ్య కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు గారు వ్యక్తిగత, కుటుంబ కారణాల రీత్యా పదవి నుంచి తప్పుకుంటున్నట్లు రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇప్పటివరకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన ఈడుపుగంటి మోహనరావును ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మిగిలిన రాష్ట్ర కమిటీ యథావిధిగా కొనసాగుతుందని సమావేశం వెల్లడించింది. త్వరలో రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో జిల్లా కమిటీల నిర్మాణం చేపట్టి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ %ఉ% ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, ఏపీ డ్రైవర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. పాపారావు, ఎన్టీఆర్ జిల్లా డ్రైవర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వరరావు సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లు హాజరయ్యారు.

మనసు బాగుంటే జీవితం బాగుంటుంది

చీరాల,(జర్నలిస్ట్ ఫైల్): మనిషికి మనసు బాగుంటే జీవితం కూడా బాగుంటుందని బాపట్ల జిల్లా మానసిక ఎడ్యుకేషన్ కౌన్సిలర్ ప్యారి జాను సూచించారు. చిరాల కే జి బి వి పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహనా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ టి.వి. సుజాత అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎన్. ప్యారీ జాన్, బి. జయంతి పాల్గొని ఉపాధ్యాయులకు మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్ నిర్వహించారు. మానసిక ఒత్తిడిని నియంత్రించడం, సానుకూల ఆలోచనలను పెంపొందించడం, మరియు విద్యార్థులతో సాన్నిహిత్య సంబంధాలు ఏర్పరచుకోవడం గురించి మార్గదర్శకత్వం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు.

ఒక్క డీఏతో పండగ చేసుకోమంటున్నారా ?

- ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కాకర్ల చైర్మన్ వెంకట్రామిరెడ్డి

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :ఉద్యోగులను చంద్రబాబు దారుణంగా మోసం చేశారని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కాకర్ల చైర్మన్ వెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని.. ఇప్పటివరకు పీఆర్సీ కమిషన్ అపాయింట్ చేయలేదంటూ ఆయన దుయ్యబట్టారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు రూ.34 వేల కోట్లు ఉన్నాయి. ఆ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? అంటూ నిలదీశారు.

"ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ఎందుకు రెగ్యులర్ చేయడం లేదు. ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదు. మాకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఇవ్వకపోగా పని ఒత్తిడి పెంచారు. ఇంటింటి సర్వేల పేరుతో ఉద్యోగులను ప్రభుత్వం వేధిస్తోంది. ఉద్యోగులను మోసం చేయడమే పనిగా ప్రభుత్వం పెట్టుకుంది" అని వెంకట్రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఒక డీఏ ఇవ్వడానికి ప్రభుత్వానికి 16 నెలలు సమయం పట్టింది. తక్షణమే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి. ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి" అని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు.

పెన్షనర్ల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న చంద్రబాబు.. ఆ కార్పొరేషన్ ఎక్కడ ఏర్పాటు చేశారు. ఉద్యోగ. ఉపాధ్య వర్గాలు ఆగ్రహంగా ఉన్నాయని... ఉద్యోగ సంఘాలను పిలిచి ఒక్క డిఏతో మమ అనిపించారు కూటమీ పాలనలో ఉద్యోగం ఉన్నవాడు.. ఉద్యోగం లేని వాడు సంతోషంగా లేడు. 2.70 లక్షల వాలంటీర్లను పదివేలు ఇస్తానని మోసం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం వల్ల ఖర్చు పెరిగిపోయిందని చంద్రబాబు మాట్లాడుతున్నారు. బేవరేజెస్లో 18 వేల ఉద్యోగులను తొలగించారు. ఫైబర్ నెట్ లో 2 వేల మంది ఉద్యోగులను తొలగించారు. ఎండియూ వాహనాల వ్యవస్థను రద్దు చేసి ఆనందం పొందుతున్నారు.

ఆబ్కారీ సన్నను రద్దు చేసే కార్యక్రమం చేస్తున్నారు.. చివరకు సచివాల ఉద్యోగులను కూడా మోసం చేశారు. చంద్రబాబు గతంలో బకాయిలు పెట్టిన రెండు డిఎలను వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెల్లించారు. ఆఖ వర్కర్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచారు. వైఎస్ జగన్ వ్యవస్థలను విస్తృత పరిచారు. ఉద్యోగులకు బకాయిలను మనస్ఫూర్తిగా చెల్లించేందుకు వైఎస్ జగన్ ప్రయత్నించారు.' అని వెంకట్రామిరెడ్డి తెలిపారు.

థాంక్యూ సీఎం సార్...

డీఏ పెంపుపై టీఎన్‌యూఎస్ కృతజ్ఞతలు

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుకగా ఒక డీఏను విడుదల చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో సంతోషం నెలకొంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రి వర్గ ఉపసంఘం చర్చించగా, అనంతరం ముఖ్యమంత్రి స్వయంగా చర్చించి పలు కీలక ప్రయోజనాలకు అంగీకారం తెలపడం హర్షణీయమని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు పేర్కొన్నారు.

డీఏ పెంపుతో పాటు రూ.830 కోట్ల ఈఎల్స్ జమ, పోలీసులకు సరెండర్ లీవ్ అనుమతి, మహిళా ఉద్యోగులు చైల్డ్ కేర్ లీవ్‌ను పూర్తి సర్వీస్ పొడవునా వినియోగించే అవకాశం, ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు వంటి నిర్ణయాలు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు ఊరటనిచ్చాయని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలుపుతూ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు బండారు హరీష్, రజనీబాబు నాయుడు, కే. రామలింగప్ప, చుండి పద్మావతి, పూర్ణచంద్రరావు, కొత్తగొర్ల వెంకటరావు, మక్కపాటి రాంబాబు, తల్లపనేని రామారావు, ఎన్. జగదీశ్, కే. జయరాజు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల పట్ల సానుకూల వాతావరణం నెలకొల్పుతూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తులో మరింత మేలు చేస్తాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రజాప్రయోజకర పనులు వెంటనే చేపట్టండి

- వినియోగంలోని లేని బావులను సద్వినియోగం చేసుకోండి
- కాంప్లెక్స్ ల రీమోడలింగ్, వాకింగ్ ట్రాక్ ల నిర్మాణంపై దృష్టి సారించండి
- టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :వినియోగంలోలేని మంచినీటి బావుల ప్రదేశాలను ఏదైనా ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలకు వినియోగించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయమంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు వైడింగ్ పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. జాలయ్య కాంప్లెక్స్, టైర్ మార్కెట్ కాంప్లెక్స్, రాజారాం కాంప్లెక్స్ ల రీమోడలింగ్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాలాజీనగర్, ఐపీడీ కాలనీ, నెహ్రూనగర్ తోపాటు నాజ్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు 60 అడుగుల నుంచి 80 అడుగులు రోడ్డు విస్తరణపై చర్చించారు. మణిపురం బ్రిడ్జి సర్వీస్ రోడ్డు కోసం లిడ్ కార్పొరేషన్ నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ తోపాటు అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ల నిర్మాణంపై దృష్టి సారించాలన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం : సీఐటీయూ

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను చర్చించి పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం, 16 నెలల తర్వాత ఒక్క డీఏ మాత్రమే ప్రకటించడం ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి సృష్టించిందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవి నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగరావు పేర్కొన్నారు..

రాష్ట్ర ప్రభుత్వం 2025 జూలై నాటికి చెల్లించాల్సిన నాలుగు డీఏ బకాయిలలో రెండు మాత్రమే ఇవ్వాలని ప్రకటించింది. ఉద్యోగులకు మొత్తం దాదాపు 32 వేల కోట్ల రూపాయల వేతన బకాయిలు, వీటిలో నాలుగు విడతల సరెండర్ లీవ్ బకాయిలు ఉన్నాయి. పోలీసు విభాగానికి చెందిన బకాయిలు 835 కోట్లుగా ఉండగా, కేవలం 105 కోట్ల రూపాయలే చెల్లించడమేంటని నిలదీశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్, పిఆర్సి, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచడం, సంక్షేమ పథకాలు అమలు చేయడం, సిపిఎస్ రద్దు చేయడం వంటి హామీలను ఇంకా అమలు చేయకపోవడం ఉద్యోగుల అసంతృప్తికి కారణమని వారు పేర్కొన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ మిగిలిన మూడు విడతల డీఏ బకాయిలు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాల్సినవిగా, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

ఒక డీఏ కోసం ఇంత హంగామా... కూటమి ప్రభుత్వ హామీలు అసత్యమా?

- లెక్కల జమాల్ రెడ్డి

అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలుగా ఉద్యోగ సంఘాలను పట్టించుకోక పోవడంతో, ఒక్క డీఏ ప్రకటించడం ఉద్యో

ముఖ్యమంత్రి సహాయనిధి... ఓ వరం ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి (జర్నలిస్ట్ ఫైల్): ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలకు అవకాశంలేని అనారోగ్య బాదితులకు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా, కల్పిస్తున్న ఆర్థిక సహాయం, ఆకుటుంబాలకు ఆసరాగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు తెనాలి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక సుల్తానాబాద్, ఇండస్ట్రియల్ ఇస్టేట్ లోని, సాయి కుమార్ మందిర్, ప్రాంగణంలొ, ఆదివారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, సి ఎమ్, రిలీఫ్ ఫండ్ అర్హత సాధించిన 21మందికి, 9,58,120,ల, నగదు చెక్కులను, అందజేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర, కాలంలొ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, రాష్ట్రంలో ఎంతోమంది, సహాయం పొందారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాదితులకు అందుతున్న, ఆర్థిక సహాయం తీరు, ఆకుటుంబాలకు, ఆర్థికంగా బాసటగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుద్దూస్, ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్ వర్ధన్, సుంకర హరికృష్ణ, పాలడుగు సురేంద్ర, కోగంటి రోహిత్, పార్టీలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

వెరికోస్ వ్యాధి నిద్దారణ వైద్య పరీక్షలు

తెనాలి, (జర్నలిస్ట్ ఫైల్): రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, కళాకారులకోసం చేపడుతున్నవైద్య సేవాకార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని, వెరికోస్ వైద్య పరీక్షల శిబిరం ప్రారంభ కార్యక్రమంలో, కళల కాణాచి వ్యవస్థాపకులు, సినీ మాటలు రచయిత సాయి మాధవ్ బుర్ర పేర్కొన్నారు. స్థానిక బీసీ కాలనీలోని, పట్టణ రంగస్థల కళాకారుల సంఘ భవనములో, ఆదివారం, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం, ఏషియన్ వాస్ కూలర్ హాస్పిటల్, సంయుక్త నిర్వహణలో, ఉచితంగా, వెరికోస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్, ఈదర వెంకట పూర్ణచంద్ శిబిరం నిర్వహణ ఆవశ్యకతను వివరించారు. సినీ మాటలు రచయిత సాయి మాధవ్ బుర్ర మాట్లాడుతూ ఎక్కువసేపు నిలబడి ఉండే వారికి, కూర్చుని పనులు చేసే వారికి, తరచుగా కనిపించే వ్యాధి, వెరికోస్ అని, నరాలు ఉబ్బడం ద్వారా, చోటు చేసుకునే అనారోగ్య సమస్యలు వివరించారు. మధ్యతరగతి కుటుంబాల్లోని కళాకారులకు, ఉచితంగా సేవలు అందించడం అభినందనీయ

మన్నారు. ఉచిత వెరికోస్ వీన్స్ వైద్య శిబిరం ద్వారా, ఏషియన్ వాస్ కూలర్ వైద్యశాల వైద్యులు, డాక్టర్ దీపక్, మధు, వైద్యపరీక్షలు నిర్వహించారు. రోటరీ వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, కళాకారుల సంఘం అధ్యక్షులు బుర్రా జయలక్ష్మి గరికపాటి సుబ్బారావు, దేవరపల్లి భవాని తదితర కళాకారులు

అల్లుడినే... హతమార్చేందుకు కిడ్నాప్ చేసిన అత్త

తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) కూతురు ప్రేమించిన వ్యక్తికే ఇచ్చి పెద్దల సమక్షంలొ వివాహం చేసిన ఆతల్లి,ప్రవర్తన నచ్చని అల్లుడు, అత్తవారింటితొ తెగతెంపులు చేసుకున్నాడు. కుమార్తె కూడా తల్లివద్దకు వెళ్ళేందుకు ఇష్టపడని పరిస్థితిలొ, అల్లుడిని చంపి, కూతురుని తన వద్దే ఉంచుకునేందుకు, చేసిన కిడ్నాప్ ఎత్తుగడను పోలీసులు ఎండగట్టారు. ఆదివారం త్రీటౌన్ సి ఐ ఎస్. సాంబశివరావు, అల్లుడినికిడ్నాప్ చేసిన కేసువివరాలు మీడియాకు వివరించారు. త్రీ టౌన్ పరిదిలొని సీఎం కాలనీలో నివాసం ఉండే, తలమలై మణికంఠ, రెండు సంవత్సరాల క్రితం, వినుకొండ కు చెందిన తిరువాయలపాటి పరంధామయ్య విజయలక్ష్మి, కుమార్తె లిఖితను వివాహం చేసుకున్నాడు.

ఈక్రమంలొ మణికంఠ తన అత్త విజయలక్ష్మి ప్రవర్తన నచ్చక, తన భార్య లిఖితను, పుట్టింటికివెళ్ళే ఆలోచనరాకుండా చూసుకున్నాడు. లిఖిత కూడా తల్లి విజయలక్ష్మిని దూరం పెట్టింది. అనేక పర్యాయాలు కూతురుకి దగ్గరవ్వాలని ప్రయత్నించినా తనకు అనుకూలంగా కూతురు లిఖిత మారకపోవడంతొ, విజయలక్ష్మి అల్లుడిపై ద్వేషం పెంచుకుంది.

అల్లుడిని హతమార్చైనా, కూతురుని తనవద్దకు తీసుకు వెళ్ళేందుకు, శనివారం రాత్రి,కారులొ, మరోనలుగురువ్యక్తులతొ,తెనాలి వచ్చిన విజయలక్ష్మి, సి ఎమ్ కాలనీకి వెళ్ళి, అల్లుడు మణికంఠను, పథకం ప్రకారం కిడ్నాప్ చేసి, కారులో, తీసుకు వెళుతుండా, మణికంఠ 112,కు, తన ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు.

దీంతొ పోలీసులు అప్రమత్తమై, చేబ్రోలు మండలం శేకూరు వద్ద, మణికంఠనుకిడ్నాప్ చేసి తీసుకువెళుతున్నకారునుఅడ్డగించి, కారులొ ఉన్న, విజయలక్ష్మిని, కిడ్నాప్ కు, సహకరించిన మల్లెల వేణుగోపాల్, నక్కా కిరణ్, బండారు యశ్వంత్, బత్తుల కోటయ్యలను అరెస్ట్ చేసి, ఆదివారం మీడియా సమవేశంలొ, పై వివరాలుతెలిపారు. కిడ్నాప్ లోపాల్గొన్న అందరిపై, రౌడీషీట్ ఓపెన్ చేస్తామని,ముద్దాయిలను, న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు సి ఐ, సాంబశివరావు తెలిపారు.

ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించండి

- ఆస్ట్రేలియా-ఇండియా స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో ఏపీని చేర్చండి
- ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కే తో మంత్రి లోకేష్ భేటీ

సిడ్నీ (ఆస్ట్రేలియా): ఆస్ట్రేలియా – ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా–ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా–ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు మా రాష్ట్ర ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్ లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ – గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలని అన్నారు.

ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ %–% 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా – భారత్ నడుమ ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండుదేశాల నడుమ $ 48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- జనసేన 44వ డివిజన్ అధ్యక్షులు పవన్ వెంకీ సేవాభావం అభినందనీయం: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :గుంటూరు పశ్చిమ నియోజకవర్గం కొరిటిపాడు మున్సిపల్ పార్క్ వెనుక ఆర్‌సీయం పాఠశాల ప్రాంగణంలో 44వ డివిజన్ జనసేన అధ్యక్షులు పవన్ వెంకీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి శనివారం గంటలకు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ "50 సంవత్సరాలు పైబడిన పెద్దవారిలో చాలామంది కంటి సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారందరికీ ఉపయోగపడే విధంగా ఈరోజు ఈ ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం. అవసరమున్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం కోసం శంకర్ ఐ హాస్పిటల్‌తో పవన్ వెంకీ గారు కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే దాదాపు 120 మందికి పరీక్షలు జరిగాయి, అందులో 60 మందికి ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు. వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేసి, పూర్తి వైద్యసేవలు అందించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి" అని తెలిపారు. "వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని సుదూర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వచ్చి సేవలు పొందుతున్నారు. ఇది ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం. ఇలాంటి సేవా కార్యక్రమాలు పశ్చిమ నియోజకవర్గ ప్రజల మేలు కోసం నిరంతరం కొనసాగుతాయి. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం కృషి చేస్తుంది" అని, సమాజసేవ కోసం కృషి చేస్తున్న జనసేన డివిజన్ అధ్యక్షులు పవన్ వెంకీని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, అడపా మాణిక్యాల రాజ్, విజయ లక్ష్మి, పద్మలత మరియు శంకర్ ఐ హాస్పిటల్ వైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టైమ్ పాస్ కోసమే కోటి సంతకాలు : ఎమ్మెల్యే నసీర్

- లిక్కర్ స్కామ్ బయటపడిందనే సాకుతో డైవర్షన్ రాజకీయాలు
- పీపీపీ విధానంతోనే అభివృద్ధి
- మెడికల్ కాలేజీలపై వైసీపీది తప్పుడు ప్రచారం
- వడ్డెరలకు మైనింగ్ లో 15 శాతం హర్షణీయం

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :"టైమ్ పాస్ కోసమే వైసీపీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది. లిక్కర్ స్కామ్ బయటపడిందనే సాకుతో డైవర్షన్ రాజకీయాలు చేస్తోంది" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మైనింగ్ రంగంలో వడ్డెరలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించడంపై ఆదివారం ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘ నాయకులు ఆదివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వడ్డెరల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ అన్నిరకాలుగా అండగా ఉందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు తగ్గించిందని చెప్పారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 16,800 మంది బీసీలు రాజకీయ అవకాశాలు కోల్పోయారని పేర్కొన్నారు. దేశమంతా పీపీపీ విధానంతోనే అభివృద్ధి పథంలో పయనిస్తుంటే.. వైసీపీ మాత్రం అభివృద్ధికి విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. మెడికల్ కాలేజీల నిర్మాణం ద్వారా పేదలకు సీట్లు లభిస్తాయని, దీనికి వైసీపీ ఓర్వుకోలేకపోతోందని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ లో జోగి రమేశ్ పాత్ర తేటతెల్లమైందని స్పష్టం చేశారు.

ప్రజలకు తిరస్కరించినా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ఆర్థిక ప్రగతికి కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవల్ల వెంకట్, చల్లా ఆంజనేయ ప్రసాద్, నగాల సుజాత, పెనుగొండ భాస్కర్, తన్నీరు సాంబయ్య, చల్ల నాగరాజు, ప్రసాద్, బత్తుల శ్రీనివాసరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన బ్యాంకు అధికారి

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. రవికుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, అమరావతిని రాష్ట్ర రాజధానిగా అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాలకు సంబంధించి ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో త్వరలోనే అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ కేంద్ర కార్యాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, అమరావతి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే స్మార్ట్ క్యాపిటల్‌గా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, అమరావతి నిర్మాణంలో సైతం భాగస్వామ్యం కావాలని కోరారు. తెలుగువారు జాతీయ స్థాయిలో బ్యాంకింగ్ రంగంలో కీలక పదవుల్లో విశేష గుర్తింపు తెచ్చుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని ముఖ్యమంత్రి అభినందించారు. అమరావతిలో నిర్మించనున్న క్వాంటమ్ వ్యాలీ సేవలు బ్యాంకింగ్ రంగానికి ఎంతో ఉపయోగపడుతాయని, ఈ దిశగా క్వాంటమ్ సేవలు అన్ని బ్యాంకులు వినియోగించుకుని ప్రజలకు మరింత చేరువవ్వాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆర్థిక, పెట్టుబడుల విస్తరణ, రాష్ట్ర ఆర్థిక మౌలిక వసతుల బలోపేతంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది.

బోధన దృష్ట్యా యాప్ లు తగ్గాయి

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల విలువైన బోధన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్వం అమల్లో వున్న యాప్ లను తగ్గించి కనిష్ఠ సంఖ్యకు తీసుకు రావడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక ఆదివారం తెలిపారు. హాజరు ఉదయం, సాయంత్రం మాత్రమే వేయవలసి ఉందన్నారు. అసెస్మెంట్ పుస్తకాల విషయంలో ఉపాధ్యాయుల అభ్యంతరాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, పిల్లలకు మధ్యాహ్న భోజన పథక వివరాలు అందించుట ప్రధానోపాధ్యాయుల విధులలో భాగమని చెప్పారు. ప్రతి నెలలో జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశం రోజున హాజరు సంబంధిత నిర్దేశాలకు అనుసరించి నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయులు వారికి నిర్దేశించబడిన పనులు చేయుట వారి విధులలో భాగంగా భావించాలని, దానిని భారంగా భావించకూడదని సూచించారు. ఉపాధ్యాయులు సాధ్యమైనంతమేర బోధనకే పరిమితమగుటకు అన్ని విషయాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ప్రభుత్వ నిర్దేశముల మేరకు అవసరమైన చర్యలు చేపటుట జరుగుతుందని వివరణ ఇచ్చారు.

పార్వతీపురం మన్యం(జర్నలిస్ట్ ఫైల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పార్వతీపురం మన్యం జిల్లా లో ఆదివారం భారీ పేలుడు సంభవించింది. పార్వతీపురం మన్యం జిల్లాలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు నుంచి ఏఎన్ఎల్ పార్సిల్‌కి వచ్చిన సామన్లు దించుతుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురికి తీవ్రగాయాలు కాగా... మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగ్రాతులని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఇరువురిని విశాఖపట్నంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో బస్సు అద్దాలు, సామగ్రి మ్మెత్తం ధ్వంసమయ్యాయి.

ఈ ఘటనపై పోలీసులకు ఆర్టీసీ అధికారులు, స్థానికులు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అయితే, ఈ ప్రమాదానికి కారణం ఇంకా తెలియరాలేదు. బాణసంచా పేలుడా? లేక ఏమైనా బాంబులు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్యవైశ్యులు సామాజిక సేవకులు : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

- అప్పిరెడ్డిని ఘనంగా సత్కరించిన ఆర్యవైశ్యులు

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :ఆర్యవైశ్యులు సామాజిక సేవకులని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. సేవా రంగంలో సర్వులకూ ఆదర్శపాత్రులని తెలిపారు. ఆర్యవైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని ఒక హొటల్లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, "రాజకీయాల్లోకి వచ్చేనాటికి నా దగ్గర ధన బలం లేదు.. కుల బలం లేదు.. కనీసం రాజకీయ వారసత్వం కూడా లేదు.. అయినా అప్పిరెడ్డి మా వాడని గుండెలకు హత్తుకున్న గుంటూరు ప్రజల ప్రేమానురాగాలే ఊపిరిగా పెరిగాను! ఆర్యవైశ్యుల ఆదరాభిమానాలే ఆలంబనగా ఎదిగాను!! అందుకే నన్ను తమ సొంత కుటుంబ సభ్యుడిలా భావించిన ఆర్యవైశ్యులు ఎప్పుడో ఇచ్చిన అప్పిరెడ్డి గుప్తా అనే బిరుదును ఎప్పుడూ తానొక డాక్టరేట్‌లా భావిస్తాను" అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు.

ఆర్యవైశ్యులు తమ దైనందిన కార్యకలాపాలతో పాటు దాతృత్వ కార్యక్రమాలలో సైతం ఎప్పుడూ మిగిలిన వారి కంటే ఒకడుగు ముందే ఉంటారని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ఓ పక్క వర్తక, వాణిజ్య రంగాలలో తలమునకలై ఉంటూనే మరో పక్క సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి శ్రేయస్సు కోసం పాటుపడతారని కొనియాడారు. సమాజానికి అవసరమైన అన్ని సమయాలలో మేమున్నామని ముందుకొచ్చే ఆర్యవైశ్యుల పట్ల తనకు ప్రత్యేకమైన అభిమానమని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యులతో ఉన్న అనుబంధం కారణంగానే తాను కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. వారు తన పట్ల చూపుతున్న ఎనలేని ఆదరాభిమానాలు మరువలేనివని స్పష్టం చేశారు. సేవ, సాయం అంటే ముందుగా గుర్తొచ్చే ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఆతుకూరి ఆంజనేయులు మాట్లాడుతూ, మొదటి నుంచి ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండగా నిలిచిన వ్యక్తిత్వం అప్పిరెడ్డి సొంతమని వ్యాఖ్యానించారు. వ్యాపార పరంగా ఎదురయ్యే సవాళ్ళను అధిగమించేందుకు సైతం ఆసరాగా నిలవాలని ఆయన కోరారు.

దేవరశెట్టి చిన్ని మాట్లాడుతూ, వ్యాపార వర్గాల సమస్యల పరిష్కారంలో.. ఒడిదుడుకులను అధిగమించే విషయంలో ఎప్పుడూ తోడుగా నిలవడమే అప్పిరెడ్డి నైజమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మొగిలి సతీష్, రత్న ప్రసాద్, టీఎల్వీ వీరాంజనేయులు, కొత్త వెంకటేశ్వరరావు, అచ్యుత నాగేంద్రన్, ఆకుల వసుంధర, నూనె కిషోర్, మేడా సాంబశివరావు, బందా రవీంద్రనాథ్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), బత్తుల దేవానంద్, పానుగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467